




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 9 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 134 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 9 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 134 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం
తన ఆరోపణలపై ఇసి ఎందుకు మౌనం
వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు



# బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు సాధ్యమేనా?

### బిసి బిల్లుపై ఇరుపార్టీలకు కాంగ్రెస్ సవాల్
### తాజా రాజకీయాలపై సర్వత్రా ఆసక్తి

హైదరాబాద్,ఆగస్ట్8: పదేళ్లపాటు అధికారం అనుభవించి, ఆర్థికంగా బలపడి, ఇష్టారాజ్యంగా పాలన చేసిన బిఆర్ఎస్‌కు ప్రస్తుత పరిస్థితులు మింగుడు పడడం లేదు. వరుసగా మూడోసారి అధికారం తమదే అనుకున్న తరుణంలో పరిస్థితులు తలకిందులు అయ్యాయి. ఈ ఉక్కపోతను కెసిఆర్ కుటంబం భరించకోలేక పోతున్నది. అందుకే తరవాత తమదే అధికారం అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సర్కార్‌ను విధానాల పరంగా కాకుండా వ్యక్తిగతంగా విమరశలకు దిగుతున్నారు. ఓ వైపు విచారణ, మరోవైపు విమర్శలు, ఇంకోవైపు కూతురు కవిత సొంత రాజకీయాలు వంటి విషయాలు కెసిఆర్‌ను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అందుకే దీనిని నుంచి బయటపడే మార్గాల గురించి ఆలోచన చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రధానంగా ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందన్న ప్రచారం జోరు పెంచింది. ప్రధానంగా రేవంత్ సిఎం కావడాన్ని బిఆర్ఎస్ తట్టుకోలేక పోతోంది.ఈ క్రమంలో దీనికి చెక్ పెట్టాలన్న ఆలోచన నుంచే బిజెపికి చేరువ కావాలన్న సూత్రం పుట్టిందన్న ప్రచారం సాగుతోంది. బిసి రిజర్వేషన్ల విషయంలో బిఆర్ఎస్, బిజెపి రెండూ ఒక్కటేనని కాంగ్రెస్ విమర్శిస్తోంది. బిజెపికి దగ్గర కావడానికి బిఆర్ఎస్ యత్నించిందని కవిత కూడా సంచలన ఆరోపణలు చేసింది. ప్రధానంగా రెండు విషయాలపై బిఆర్ఎస్‌లో అంతర్గతంగా చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ బిఆర్ఎస్ అంటే కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు లాంటి వారి మధ్యనే అని గుర్తించాలి. ఇకపోతే ఎమ్మెల్యేల అనర్హతపై బిఆర్ఎస్ పట్టుబడుతోంది. మూడునెలల సమయం




భారీవర్షాలతో నగరంలో

# ఇక్కట్లు

### అప్రమత్తంగా ఉండాలి సిఎం ఆదేశం
### పొంగిప్రవహిస్తున్న మూసీ నది
### ఈదులవాగులో కొట్టుకు పోతున్న కారును కాపాడిన స్థానికులు



హైదరాబాద్,ఆగస్ట్8: హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి

# ప్రారంభించాలి

### పనులు ఆగిపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు
### అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష



# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

### ప్రతి పథకం వెనకా కమిషన్ల బాగోతం
### ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం
### బిఆర్ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ
### ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు

హనుమకొండ,ఆగస్ట్ 8: గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమిషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమిషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు



# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

### వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్
### ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకి
### భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
### అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది
### ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే
### సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు
### సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
### సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్

హైదరాబాద్,ఆగస్ట్ 8: ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం









# బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు సాధ్యమేనా?

ఇవ్వడంతో దీనిని గట్టిగా ప్రచారం చేస్తోంది. ప్రస్తుత రాజకీయాలను మలుపు తిప్పాలన్నదే వారి ఎత్తుగడగా ఉంది. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఐదుగురిలో కేశవరావు జారుకుని రాజీనామా చేశారు. బిజెపికి కూడా రాజ్యసభలో బలం అవసరం. నలుగురు రావడం అంటే తక్కువేమీ కాదు. అందుకే బిఆర్ఎస్, బిజెపిల విలీనపై ఈ మధ్య పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. ఇందులో ప్రధానంగా బిఆర్ఎస్ విలీనం అయితే కెసిఆర్ కేంద్రమంత్రిగా ఢిల్లీకి వెళ్లడం.. ఒప్పందంగా ఉండొచ్చు. తదుపరి కాలంలో తెలంగాణలోనూ షిండేలను సృష్టించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అన్నది కావచ్చు. ఇవన్నీ కూడా ఊహాజనితమే అయినా ..వీటిచుట్టే ప్రచారం సాగుతోంది. బిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు కలిశాక వారి బలం ఇప్పుడున్న పరిస్థితుల్లో 36కు చేరుకుంటుంది. ఓ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. వారిని కూడా వెనక్కి రప్పించడం జరగవచ్చు. లేదా కోర్టు ద్వారా ఒకరిద్దరి పై వేటు వేయించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి.అందుకే తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయనే భ్రమను కలిపిస్తున్నాయి. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగైదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది.కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర పూరిత ప్రచారం అన్నారు కానీ.. ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువ మంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు. గతంలో కెటిఆర్, హరీష్ రావుల ఢిల్లీ టూర్‌పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు గుప్పించారు. అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇదే క్రమంలో సుప్రీం తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయించేందుకు న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి నిప్పులేనిదే పొగరాదు. ఎక్కడో ఒకచోట ఏదో ఒక సందర్భం లేకుండా ఇలాంటి వార్తలు రావు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి పొత్తు చర్చలు జరగకపోతే.. ఈ విషయాన్ని ఖండించడానికి రెండు పార్టీలు ఎందుకు తటపటాయిస్తున్నాయన్నది రాజకీయవర్గాల నుంచి వస్తున్న మొదటి ప్రశ్న. నిర్మోహమాటంగా ఖండించడానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్ధంగా లేరు. బీజేపీతో పొత్తు లేదా విలీనం అంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించడానికి నిరాకరిస్తున్నారు. తెలంగాణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని కెటిఆర్ చెబుతున్నారు. తెలంగాణ ఉన్నంతవరకు గులాబీ జెండా ఎగురుతుందన్నారు. కాంగ్రెస్‌కు బిజెపి సహకరిస్తోందని కూడా ఎదురుదాడి చేస్తున్నారు. విలీనం లేదా పొత్తు కుదిరితే బీఆర్ఎస్ పార్టీకి ఉన్న క్యాడర్ బలం..బీజేపీకి కలసి వస్తుందని.. కింది స్థాయి వరకూ పార్టీ నిర్మాణం ఏర్పడుతుందని ..ఇతర సీనియర్ నేతలు పాజిటివ్‌గా స్పందిస్తున్నారని అంటున్నారు. అయితే బీఆర్ఎస్ క్యాడర్ మాత్రం.. అలాంటి పరిస్థితి రాదని.. కేసీఆర్ తన పార్టీని ఇతర పార్టీల్లో కలిపేంత నిర్ణయం తీసుకోరని, పొత్తులకు కూడా దూమని అంటున్నారు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## భారీవర్షాలతో నగరంలో
# ఇక్కట్లు

భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసి ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు- చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళ్తుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళు ్లగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి
# ప్రారంభించాలి

హైదరాబాద్,ఆగస్ట్ 8 ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు- చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సు లతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం అన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చన్నారు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది. ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదం తర్వాత అక్కడ పనులు ఆగిపోయాయి. దీంతో ఆ పనులను పునః ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సొరంగంలో ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ- సిఫార్సులతో పనులు తిరిగి మొదలు పెట్టాలని ఉత్తమ్ అన్నారు. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మి పనికే ఆగిపోవడం దురదృష్టకరం. ఎస్ఎల్‌బిసి పూర్తి కాకపోవడంతో ఎత్తిపోతలకు రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అందుకే అత్యాధునిక సాంకేతికతతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన
ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు.
కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు.నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ-ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు.
ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు- సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ. వేల కోట్లు- అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజాయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు- ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు- మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు- తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు- చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీ-బీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్
చేశారన్నారు. ఎన్నికల సమయంలో దొరికిన నగదంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. దాదాపు రెండు గంటలపాటు- బండి సంజయ్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షిగా బండి సంజయ్ అందించిన వాంగ్మూలాన్ని వారు రికార్డు చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలను సిట్ అధికారులకు బండి సంజయ్ అందజేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి మీ ఫోన్ ట్యాప్ అయినట్లు- బండి సంజయ్‌కు సిట్ అధికారులు వివరించారు. అలాగే ఎవరితో ఎంత సేపు మాట్లాడారన్న డేటాను సైతం ఆయనకు వారు సాక్ష్యాలతో సహా చూపించారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో బండి సంజయ్ మాట్లాడిన డేటాకు సంబంధించిన వివరాలను ఆయనకు సిట్ అధికారులు ఈ సందర్భంగా అందజేశారు.

# తల్లీకూతరు దారుహత్య
## జనగామ జిల్లాలో ఘటన

జనగామ,ఆగస్ట్8(: జనగామ జిల్లా, జఫర్‌గడ్ మండలం, తమ్మడపల్లిలో తల్లీకూతురు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. అందరితోను కలివిడిగా ఉండే వారు హఠాత్తుగా హత్యకు గురికావడంతో గ్రామస్థులు ఉలిక్కిపడ్డారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన గాలి రాణమ్మ (60), ఆమె తల్లి తుమ్మ అన్నమ్మ (90) ఇద్దరు గుర్తు తెలియని దుండగుల చేతిలో గురువారం రాత్రి హత్యకు గురయ్యారు. ఇంట్లో నిద్రిస్తున్న వారిద్దరిని నిద్రలేపిన దుండగులు హత్య చేసి, అక్కడి నుండి పారిపోయారు. శుక్రవారం ఉదయం ఈ హత్యోదంతం వెలుగు చూసింది. తమ్మడపల్లి (ఐ)కి చెందిన గాలి జార్జిరెడ్డి మొదటి భార్య సుందరి. వీరికి ఇద్దరు సంతానం. కుమారుడు, కుమార్తె ఉన్నారు. సుందరి అనారోగ్యంతో మృతి చెందిన అనంతరం జార్జిరెడ్డి దేవరుప్పుల మండలం, నీర్మాలకు చెందిన తన భార్య స్వంత సోదరి రాణమ్మను రెండో భార్యగా వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కూతురు ఉంది. జార్జిరెడ్డి 25 సంవత్సరాల క్రితమే మృతి చెందాడు. దీంతో గ్రామంలో ఒంటరిగా ఉంటున్న రాణమ్మ తన తండ్రి మృతి చెందడంతో తల్లి అన్నమ్మను తమ్మడపల్లి (ఐ)కి తీసుకువచ్చి పోషించుకుంటోంది. గత ఏడేళ్లుగా ఇద్దరూ కలిసి ఉంటు-న్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న తల్లీకూతురు గుర్తు తెలియని దుండగుల చేతిలో హత్యకు గురికావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట్ ఎసిపి అంబటి నర్సయ్య, సిఐ శ్రీనివాస్ రావు, ఎస్ఐ బి రామ్ చరణ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను వరంగల్ ఎంజిఎంకు తరలించారు. కాగా, వీరిద్దరి హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఫసల్‌బీమా యోజనతో రైతులకు అండ
## ప్రభుత్వ నిర్ణయంతో రైతుల్లో ఆనందం



హైదరాబాద్,ఆగస్ట్8: కేంద్రం తీసుకుని వచ్చిన ఫసల్ బీమాలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రైతులకు మేలు జరుతుందని కూడా తెలిపింది. రైతులను ఆదుకునే క్రమంలో పసల్ బీమా యోజనలో చేరడం, రైతల కిస్తీకూడా ప్రభుత్వమే భరిస్తుందిన సిఎం, డిప్యూటి సిఎంలు కూడా వెల్లడించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుంది..ప్రకృతి కరుణించక అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతూ... ఇక వ్యవసాయం వద్దు అనుకునే రైతన్నకు ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన అండగా నిలుస్తోంది. దేశానికి వెన్నుముక రైతు , రైతు పంటలు పండిస్తేనే ప్రజలకు ఐదు వేళు ్ళ నోట్లోకి వేలుతాయి. అలాంటి రైతు తాము పండించిన పంటకు అకాల వర్షాలతోనో అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతే అ రైతు పరిస్తితి ఏంటి అనుకునే తరుణంలో ఫసల్ బీమాయోజన వారికి ఆసరాగా నిలిచింది. పంట నష్టపోయిన రైతన్నను అమ్మలా అదుకుంటూతుంది. వ్యవసాయం దండుగ అని గతంలో అన్న రైతుకు వ్యవసాయం పండుగా అనేలా ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలకు బెదరకుండా తమ భూమిని సాగు చేసి వ్యవసాయాన్ని చేసే దైర్యాన్ని ఇస్తుంది.. ఫసల్ బీమా యోజన పథకం. రైతు తాము పండించే పంట పెట్టుబడి ఎకరాకు అందులో రెండు శాతం ఫసల్ బీమా పథకం ప్రీమియం కడితే చాలు వరిపంటకు ఎకరాకు 34 వేల బీమా ఉండగా అందులో రెండు శాతం అంటే 680 రూపాయలు ప్రీమియం కడితే చాలు అలగే మొక్క జొన్న ... వేరుశనిగే పంటలకు రెండు శాతం ఉండగా పసుపు పంటకు మాత్రం 3.5 శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంది.. దీంతో రైతుకు ఎదురయ్యే ఇబ్బందులు తెగుళ్ళు .. వడగళ్ళు.. పిడుగులు.. అకాల వర్షాలతో పంట నష్టపోతే ఆ రైతుకు ఫసల్ బీమా రక్షణగా నిలుస్తుంది.. వీటితో పాటు ఇందులోనే వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా పత్తి పంటతో పాటు మిర్చిపంటకు కూడా రైతు 5 శాతం ప్రీమియం చెల్లిస్తే వాతావరణం అనుకులించ కున్న వేసిన విత్తనం మొలకేత్తకపోయిన రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట పెట్టుబడి నష్ట పోకుండా ఫసల్ బీమా పథకం అండగా నిలుస్తుంది. పంటకోత తర్వాత జరిగే నష్టాలకూ బీమా వర్తిస్తుంది. పంటనష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. అంతేకాదు క్లెయిమ్ సెటిల్ కోసం పంట నష్టాన్ని అంచనా వేయటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడతారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా పంట కోత సమాచారాన్ని ఫొటోలు తీసి, అప్‌లోడ్ చేస్తారు. గతంలో ఎన్నో పంట బీమా పథకాలు ఉన్న కూడా తాము అకాల వర్షాలతో నష్టపోయే వాళ్ళమని... ఇప్పుడు ఫసల్ బీమాపై వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు అవగాహన కల్పించడంతో తాము వ్యవసాయం అంటే కష్టం కాదని వ్యవసాయాన్ని ఇష్టంతో చేసుతున్నామని రైతులు తెలుపుతున్నారు.

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

బెంగళూరు,ఆగస్ట్ 8: ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.



# మడిపల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్ .

## సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు సీజ్.

కరీంనగర్/జమ్మికుంట/ఆగస్ట్ 08/ అక్షరం న్యూస్:-

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో హుజరాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి. వెంకటరమణ హాజరయ్యారు. గ్రామంలోని అన్ని వార్డులలో తిరుగుతూ అనుమానితులను, ఎలాంటి పత్రాలు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి డీసీపీ వెంకటరమణ గ్రామంలో ఎలాంటి అనుమానితులు మీ గ్రామంలో తిరుగుతున్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందివ్వాలని అన్నారు. గ్రామాలను సైబర్ నేరగాళ్లు ఎక్కువగా టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని మీ యొక్క మొబైల్ ఫోన్ కు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే మీ యొక్క వ్యక్తిగత సమాచారం చెప్పవద్దని ఏదైనా అనుమానం కలిగితే, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ కు గాని, స్థానిక పోలీసులను సంప్రదించాలని ప్రజలకు తెలిపారు. గ్రామాల్లో యువత మాదక ద్రవ్యాల కు అలవాటు పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లలను గమనిస్తూ ఉండాలని గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్, రూరల్, సిఐలు, రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ,




హుజరాబాద్ టౌన్ సిఐ కరుణాకర్, నాలుగు మండలాల ఎస్ఐలు, హెడ్ కానిస్టేబులు. సిబ్బంది పాల్గొన్నారు.

# వారాహి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు ఘన సన్మానం.

## చేనేత కార్మికులను సత్కరించిన కుడికాల భాస్కర్, చిలుక మారి శ్రీనివాస్ .

**కరీంనగర్/ హుజూరాబాద్/ఆగస్టు.08/అక్షరం న్యూస్:-**

హుజూరాబాద్ పట్టణంలోని రాంపూర్ గ్రామంలోగల బాపుజీ చేనేత సంఘంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వారాహి ఫౌండేషన్ ఛైర్మన్ కుడికాల భాస్కర్ హాజరై బాపుజీ సంఘంలో పనిచేస్తున్నటువంటి నేత కార్మికులకు టిఫిన్ బాక్స్ లతోపాటు, చేనేత కండువాలు బహుకరించి వారిని సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ చేనేత దినోత్సవం సందర్భంగా నేత కార్మికులకు సత్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని పద్మశాలి కార్మికుల శ్రేయస్సు కొరకు నావంతు సహాయక సాకారం అందిస్తున్నానని తెలిపారు. కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడుతానని హామీ ఇచ్చిన కుడికాల భాస్కర్ ని చేనేత కార్మికుల నాయకులు రాజమౌళి తోపాటు మిగతా నేత కార్మికులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వారాహి సంస్థ డైరెక్టర్లు చిలుకమారి శ్రీనివాస్, గాజవెల్లి మనోహర్, జినుకల్ల లక్ష్మణ్ రావు, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ, మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, గాజంగి అఖిల్, చెల్పూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు అడెపు సమ్మయ్య, శాలపల్లి పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు అడెపు పోచమల్లు, స్థానిక పద్మశాలి



నాయకులు కురపాటి రామచంద్రం, చంద్రమౌళి, వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

# ముని్సిపల్ కార్మికులకు సేవలు మరువలేనివి

## ముని్సిపల్ కమిషనర్ అయాజ్ .

**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 08/అక్షరం న్యూస్:-**

జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మేదరి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మధిర రవీందర్ తల్లి కీర్తిశేషులు మదిరే రామమ్మ రెండవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ముని్సిపల్ కార్మికులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముని్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ముని్సిపల్ కార్మికులు సేవలు మరువలేని వని కార్మికుల వల్లే పట్టణం కాలనీలు సుందరంగా ఉంటాయన్నారు. బార్డర్లో జవాన్లు దేశం కోసం పోరాటం చేస్తుంటే ముని్సిపల్ కార్మికులు పట్టణ ప్రజల ఆరోగ్యం బాగుండేందుకు వారు అనేక కష్టనష్టాలు ఓర్చుకొని పనిచేస్తుంటారని అలాంటి కార్మికులను గుర్తించుకొని చీరలు పంపిణీ చేస్తున్న మధిర రవీందర్ ను కమిషనర్ అభినందించారు. కార్మికులను ప్రజలు గౌరవించినప్పుడే పట్టణం మరింత సుందరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ముని్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, ముని్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం



**పాల్వంచ ఆగష్టు 08 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్ కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ శివాలయంలోని శ్రీ సరస్వతి, శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకము నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి ఛైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, సందుపట్ల రమ్య, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు దేవాలయంలో చండీహోమం



శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహోమం" శనివారం రోజున జరుపబడునని, ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516.00 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెనని, చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడునని, ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడునని, హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెనని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజనీ కుమారి, పాలకమండలి సభ్యులు ఒక ప్రకటనలో తెలియచేశారు. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించగలరని తెలియజేశారు.

## కలెక్టర్, సబ్ కలెక్టర్ లకు రాఖీలు కట్టిన మహిళా న్యాయవాదులు

**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 08 (అక్షరం న్యూస్)**

రక్షాబంధన్ పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ మహిళా న్యాయవాదులు కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి మరియు భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టకి ముందస్తుగా రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రాఖీ పండుగ అనేది అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అని, కుటుంబ విలువలను గుర్తుచేసే పండుగ అన్నారు. ఇవాళ ఉన్న సామాజిక పరిస్థితుల్లో పురుషులంతా మహిళల పట్ల మరింత గౌరవ భావనతో మెలగాలని సూచించారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, వారికి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలకు రాజకీయ, వ్యాపార, వాణిజ్య అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జనపరెడ్డి గోపికృష్ణ, న్యాయవాది, జూనియర్ మహిళ న్యాయవాదులు ఆర్తి మక్కడ్, నకరికంటి ఉమా, యాస మౌనిక, అరుణ లత, అలేఖ్య తదితరుల న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఇమామ్ మౌజన్ల వేతనాల పునరుద్ధరణకు గడువు పెంపు

## రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 8 ఆగస్టు/ అక్షరం న్యూస్ :**

రాష్ట్రంలోని మసీదులలో సేవలు అందిస్తున్న ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనాలను పునరుద్ధరణ చేసేందుకు గడువు తేదీని జులై 31 నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు పొడగించడం జరిగిందని అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అమీర్ ఖాద్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మసీదులలో సేవలందిస్తున్న ఇమాం, మౌజన్ లు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జిల్లాలలోని వ క్ బోర్డ్ ఇన్స్పెక్టర్లకు అందజేయాలన్నారు.కాగా అమీర్ ఖాద్రి మాట్లాడుతూ ఇమామ్,మౌజన్ల ఇన్కమ్ సర్టిఫికెట్ అందజేయాలని మరిన్ని వివరాల కోసం అంజుమన్ ప్రెసిడెంట్ అమీర్ ఖాద్రి ని 8499882786 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిసార్,సయ్యద్ ఫైజుద్దీన్,జమాల్,హమీద్,బాబు జాని ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం.



**కరీంనగర్ /జమ్మికుంట /ఆగస్టు 08./ అక్షరం న్యూస్ :-**

జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డింగిరి హరికృష్ణ ఆచార్యులు వేణుగోపాల ఆచార్యులు వరలక్ష్మి అమ్మవారి అష్టోత్తర పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ముక్కా జితేందర్ గుప్తా, పుల్లూరి ప్రభాకర్ రావు, జిగురు సదానందం, అంతం రాజిరెడ్డి, పుల్లూరి శ్రీనివాస్

ఎదులాపురం వెంకటేష్, ఆందోల్ గోష్టి మహిళా సభ్యులు భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొనడం జరిగింది.

# జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ముందస్తు రాఖీ వేడుకలు.



**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 08/అక్షరం న్యూస్:-**

జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ముందస్తు రాఖి వేడుకలను స్థానిక పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు జమ్మికుంట టౌన్ సిఐ. రామకృష్ణ గౌడ్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా జమ్మికుంట పట్టణ, గ్రామాల ప్రజలకు రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## క్రిమిసంహారక మందు తాగి వ్యక్తి ఆత్మహత్య


**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 08 /అక్షరం న్యూస్ -:**

జమ్మికుంట పట్టణంలోని కొత్తపెల్లి కి చెందిన ఉడుత తిరుపతి (49) క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డట్టు జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ప్రతిరోజు మద్యం తాగి ఇంట్లో గొడవ చేసేవాడని కుటుంబ సభ్యులు తెలిపారని,ఆగస్టు 7 గురువారం రోజున ఉదయం పనికి వెళ్తానని చెప్పి వెళ్లిన తిరుపతి ఇంటికి రాలేదని.ఆగస్టు 8 శుక్రవారం తెల్లవారుజామున గ్రామస్తులు శ్రీరాముల పల్లె కట్ట రోడ్డు దగ్గర తిరుపతి పడున్నాడని గుర్తించి సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందివ్వగా అక్కడ వెళ్లి చూడగా మృతుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. వెంటనే జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.



# విదేశాల్లోని వలస కార్మికుల రక్షణకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?

## రాష్ట్రాలవారీగా గణాంకాలు తెలపండి
## లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
## లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి



**ఖమ్మం ఆగస్టు 08 (అక్షరం న్యూస్)**

విదేశాల్లో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి రక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రాల వారీగా వలస కార్మికుల గణాంకాల వివరాలను కోరారు. దీనికి కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. విదేశాల్లో ఉన్న తెలంగాణ కార్మికులు 45,000 మందికి పైనే ఇమ్మిగ్రేషన్ చెక్ రిక్వెస్ట్ ( ఈసిఆర్) పాస్ పోర్ట్ లను కలిగి ఉన్న..18 కేటగిరీ దేశాల్లో ఉపాధికి వెళ్ళిన భారతీయ కార్మికుల ఈ – మైగ్రేట్ పోర్టల్ ద్వారా మంత్రిత్వ శాఖ పూర్తి డేటాను సేకరిస్తుందని.. విదేశాంగ శాఖ సహాయ మంత్రి తెలిపారు. ఇలా.. ఇతర దేశాల్లో వివిధ పనులు చేసుకుంటున్న భారతీయ కార్మికులు ఈ ఏడాది గణాంకాల ప్రకారం 16,06,964 మంది ఉన్నారని.. ఇందులో తెలంగాణకు సంబంధించి 2020లో 2,984 మంది ఉండగా ఆ సంఖ్య 2025 నాటికి 45,213కు చేరినట్లు పేర్కొన్నారు.

**భద్రతకు కాన్సులేట్ ఎప్పుడూ సిద్ధమే**

విదేశాల్లో ఉన్న తెలంగాణ కార్మికులతో సహా.. అన్ని రాష్ట్రాల వారి భద్రత, రక్షణకు రాయబార కార్యాలయం ( కాన్సులేట్) పనిచేస్తుందని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ఈ–మెయిల్, అత్యవసర ఫోన్ నెంబర్లు, వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా సంప్రదించగానే.. స్పందించేందుకు ప్రత్యేక విభాగాలు, దుబాయ్, రియాద్, జెడ్డా, కౌలాలంపూర్ కీలక ప్రదేశాల్లో భారతీయ సహాయత కేంద్రాలు కూడా ఉన్నాయని తెలిపారు. కార్మికుల పని ప్రదేశాలను పరిశీలించి, అక్కడ యజమానులతో సంప్రదించి సూచనలు చేస్తాయని తెలిపారు.

**మహిళా కార్మికుల పక్షాన ప్రత్యేక రిక్రూట్ ఏజెన్సీలు**

విదేశాల్లో పనులకు వెళ్లే.. మన దేశ మహిళా కార్మికులను నియమించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రిక్రూటింగ్ ఏజెన్సీ లకు మాత్రమే అధికారం ఇచ్చినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. కష్టాల్లో ఉన్న భారతీయ పౌరులకు ఆర్థిక, చట్టపర సహాయం అందించేందుకు ఇండియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్ ( ఐ సిడబ్ల్యూఎఫ్) వినియోగించుకుని.. అత్యవసర సమయాల్లో మన దేశానికి రప్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి



## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
## జిల్లా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
## క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
## ఖమ్మం జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ఆగస్టు 08 (అక్షరం న్యూస్)**

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సుడా క్రింద జిల్లా ఆసుపత్రిలో 13 అభివృద్ధి పనులు 25 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. 23 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. తక్కువ ఖర్చుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడే యంత్రాల కొనుగోలు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, అవసరమైన నిధులను తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఆసుపత్రి నందు పేషెంట్లకు ఉపయోగపడే విధంగా టాయిలెట్స్ మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో అందుబాటులో ఉన్న యంత్రాలు, వాటి ప్రస్తుత స్థితి గతులపై రిపోర్ట్ తయారు చేయాలని, మరమ్మత్తుకు గురైన యంత్రాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన ఇన్ ఫ్రా సౌకర్యాలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. ప్రజలలో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించేందుకు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా కీలకమని, మన ఆసుపత్రికి కార్పొరేట్ లుక్ తీసుకుని రావాలని అన్నారు. ఆసుపత్రి అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, డి.ఎం.ఎఫ్.టి. లేదా ఇతర నిధుల నుంచి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వివిధ విభాగాల అధిపతులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రంపరితనంను ఎదురించాల్సిందే !



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదని గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మరోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియ చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపి నట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈక్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్–అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. 'అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహరించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికీ సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు.

ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉంది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని వశ్లేషిస్తున్నారు. భారత్‌పై గతంలో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూ జరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషాయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారత్చర్యలకు గట్టి మద్దతు లభించింది.

మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో భారత్ తన సార్వభౌమాధికరం ముఖ్యమని చాటి చెప్పాలి.

**మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు**
**భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు**

భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్– అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు. అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్





**ఖమ్మం ఆగస్టు 08 (అక్షరం న్యూస్)**

కలెక్టరేట్ ఆవరణలోని ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి, గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, గోడౌన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని ఆర్.అండ్ బి. అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా, గోడలలో నీరు ఇంకకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఏం. ఏ. రాజు, డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఈఈ లలిత, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ

తిరుమల,ఆగస్ట్8: శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాథుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా

స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుం డేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు,



దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మంత్రి పొంగులేటి రాఖీ శుభాకాంక్షలు

**ఖమ్మం ఆగస్టు 08 (అక్షరం న్యూస్)**

సోదరసోదరీమణుల మధ్య బంధాన్ని మరింత బలపరిచే రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య స్నేహం, ప్రేమ, పరస్పర రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. కుటుంబ విలువలు, ఆప్యాయతలు పెంపొందించే ఈ పండుగ అందరికీ ఆనందం, ఐక్యతను అందించాలని ఆకాంక్షించారు.



# కేసముద్రంలో "రాఖీ"సందడి

### కిక్కిరిసిన మార్కెట్ రోడ్ దుకాణాల్లో కొనుగోళ్ల దారుల సందడి



**మహబూబాబాద్/కేసముద్రం /ఆగస్టు 8/అక్షరం న్యూస్ :**
– కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల రాఖీ సందడి మొదలైంది. శనివారం రాఖీ పండుగ ఉండడంతో మహిళలు దుకాణాల దగ్గరికి వచ్చి రాఖీలను కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ రోడ్ వద్ద మరియు అంబేద్కర్ సెంటర్ వద్ద తదితర ప్రాంతాలలో రాఖీ దుకాణాలు వెలిశాయి. గత రెండు రోజుల నుండి రాఖీల గిరాకీ పెరిగింది. దీంతో రాఖీ దుకాణాలు కలకలాడుతున్నాయి. చిన్నారుల నుండి మొదలుకొని పెద్దల వరకు వివిధ రకాల రాఖీలను దుకాణదారులు అందుబాటులో ఉంచారు రాత్రి సమయంలో విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో రాఖీ దుకాణాలు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి

# రాగినేడు శ్రీ నాగలింగేశ్వర దేవాలయంలో వైభవంగా శ్రావణ లక్ష్మీ పూజలు



**పెద్దపల్లి మండలం రూరల్ (ప్రతినిధి) ఆగస్టు 6 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం, రాగినేడు గ్రామ పంచాయతీలోని శ్రీ నాగలింగేశ్వర దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు, వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు రాజేశ్వర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పుష్పాలంకరణతో అలంకరించారు. శ్రావణ మాసం శుక్రవారం కావడంతో ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పూజలో పాల్గొని లక్ష్మీదేవికి పసుపు, కుంకుమ, గాజులు, పండ్లను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ పురోహితులు, అర్చకులు ప్రత్యేక ఆరాధన, హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక వ్రతాలు, పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం శుక్రవారం పూజలో పాల్గొనడం వల్ల అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు నమ్మకం వ్యక్తం చేశారు. దేవాలయంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక రాఖీ

### ఇద్దరి బంధానికి నీవు నాకు రక్ష నేను నీకు రక్ష

### గాయత్రి విద్యానికేతన్ లో రక్షాబంధన్ వేడుకలు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 08 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ఈరోజు ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలో పాఠశాల విద్యార్థినీలు అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీకగా విద్యార్థులకు రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటారు. ఈ సందర్భంగా గాయత్రీ విద్యాసంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజిని శ్రీనివాస్ మాట్లాడుతూ రక్షాబంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ సూచికంగా సోదరి రాఖీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషం రాఖీ అనగా రక్షాబంధన్ ఇది అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు జరుపుకునే మహోత్తరమైన పండుగ చెల్లి తన అన్నయ్యను మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ అని పండగ విశిష్టతను పిల్లలకు వివరించారు "నీవు నాకు రక్ష – నేను నీకు రక్ష – మనమిద్దరం దేశానికి రక్షలి అని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు"అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి తమ అనురాగాన్ని చాటారు ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ విజయ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 9 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని108 అంబులెన్స్ వాహనాన్ని ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ మాట్లాడుతూ..అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల పనితీరును, సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు.అనంతరం.. గర్భిణీలు. రోడ్డు యాక్సిడెంట్లు, పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లోనూ 108 అంబులెన్సును మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. తనిఖీ సమయంలో పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామి మరియు సిబ్బంది ఈఎంటీ షానగంటి నరేష్, దేవేందర్ రామినేని రవి సటుకూరి రాజకుమార్ పూరెల్ల అఖిల్ తదితరులు ఉన్నారు.



# స్థానిక సంప్రదాయాలను ప్రజా చైతన్యం కోసం వినియోగించాలి

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక పోషణ రాఖీలు పంపిణీ

### 15 వేల గృహాలకు అంగన్వాడీ టీచర్లు వెళ్లి పోషణ బంధం ప్రచారం చేయాలి

### పోషణ బంధం కార్యక్రమం ద్వారా పోషకాహారం ప్రాముఖ్యత పై అవగాహన కల్పన



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు-08 అక్షరం న్యూస్**
రాఖీ పండుగ వంటి స్థానిక సంప్రదాయాలను ప్రజా చైతన్యం కోసం వినియోగించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో లిజిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కులి సంక్షేమ శాఖ లోనే అంగన్వాడీ టీచర్లు మహిళా సిబ్బంది రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం పంచినప్పటికీ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అది సరిగ్గా స్వీకరించక పోవడానికి పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత పై ప్రజలలో అవగాహన లోపం ప్రధాన కారణంగా గమనించామని అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు ప్రచార కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, ప్రజలు ప్రభుత్వ పథకాలను స్వీకరించడం లో నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారని, బలహీనంగా ఉన్న పిల్లలు సాధారణ స్థితికి చేరుకోవడానికి అంగన్వాడీల ద్వారా 'బాలామృతం', 'బాలామృతం ప్లస్' వంటి పోషకాహార పొట్లాలను తల్లిదండ్రులకు అందజేసినా, వాటిని పిల్లలకు సరిగ్గా ఇవ్వడం లేదని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.ఈ సమస్యను అధిగమించేందుకు లిలిపోషణ బంధం'లి పేరిట రాఖీ పండగ సందర్భంగా ప్రత్యేక 'పోషణ రాఖీలు' తయారు చేయించి, వాటిని జిల్లాలోని అన్ని అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేశామని , ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల ఇళ్లకు స్వయంగా వెళ్లి, ఆ ఇంటిలోని పురుషులకు రాఖీ కట్టి, పోషకాహారం యొక్క అవసరాన్ని వివరిస్తారని అన్నారు . అంగన్వాడీలలో అందించే పూర్వ ప్రాథమిక విద్య, ఒకపూట పూర్తి భోజనం, 'బేటి బచావో, బేటి పడావో' పథకం కింద బాలికల విద్య, సంక్షేమం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారని, వారి పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీకి పంపాలని కోరతారని, జిల్లాలో దాదాపు 15000 గృహాలకు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు వెళ్ళి చైతన్యం కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు.పోషణ బంధం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని , జిల్లా సంక్షేమ అధికారి , సిడిపిఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే 10వ తరగతి పరీక్షల్లో గురుకుల విద్యాలయాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### ....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రతి రోజూ గురుకులాల్లో స్టడీ అవర్స్ నిర్వహించాలి

### పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### గురుకులాల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-08 అక్షరం న్యూస్**
రాబోయే 10వ తరగతి పరీక్షల్లో గురుకుల విద్యాలయాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురుకులాల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదివే 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఆ దిశగా అవసరమైన కార్యాచరణను ఇప్పటినుంచి అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు గురుకులంలో స్టడీ అవర్స్ నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి బాగా చదువుకునేలా చూడాలని అన్నారు. జిల్లాలో వర్షాలు ఉధృతంగా కురుస్తున్న నేపథ్యంలో గురుకులాల వద్ద అప్రమత్తంగా ఉండాలని, పిల్లల ఆరోగ్య అంశంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని అన్నారు. పిల్లలకు చల్లబడిన ఆహారం అందించడానికి వీలు లేదని, రెగ్యులర్ గా తాజా ఆహారం వేడి వేడిగా అందించాలని అన్నారు. పిల్లల భోజనంలో ఉపయోగించే కూరగాయలు, ఇతర వంట సామాగ్రి నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో అందుతున్న త్రాగునీరు నాణ్యతను చెక్ చేయాలని అన్నారు. గురుకులం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.గురుకులాలోకి దోమలు రాకుండా పూర్తిస్థాయిలో మెష్ ఏర్పాటు చేయాలని అన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో అవసరమైన మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు అందిస్తే ప్రాధాన్యత ప్రకారం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు కొరత తీర్చినందుకు కృతజ్ఞతలు తెలిపిన బత్తుల నగర్ గ్రామస్తులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు.**
**అక్షరం న్యూస్/ ఆగస్టు 8:**
బూర్గంపాడు మండలం, కృష్ణసాగర్ పంచాయతీలో గల బత్తులనగర్ గ్రామములో గత కొన్ని సంవత్సరాలుగా కరెంటు సమస్య ఉన్నది, ఈగ్రామములో సుమారు96 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి అందులో 90 కుటుంబాలకి కరెంటు మీటర్లు ఉన్నా గ్రామంలో ఒకటే ట్రాన్స్ఫర్మర్ ఉండటం వలన లోవోల్టేజ్ సమస్యతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడేవాళ్ళు , గ్రామం పూర్తిగా అడవి ప్రాంతంలో ఉండడం వలన రాత్రి సమయంలో ఇంటి నుంచి బయటకు రావడానికి గ్రామస్తులు భయపడే పరిస్థితి నెలకొన్నది

దీనితో గ్రామస్తులంతా కలిసి స్థానిక గారికి చెప్పడం వలన వారు వెంటనే సానుకూలంగా స్పందించి విద్యుత్ శాఖ వారిని అదేశించడం వెంటనే విద్యుత్ శాఖ అధికారి సారపాక ఏఈ ఉపేందర్ గారు వెంటనే స్పందించి మరొక నూతన ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేశారు కావున తమ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గార్కి, ఏఈ ఉపేందర్ గార్కి మరియు విద్యుత్ శాఖ వారికి బత్తులనగర్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు , ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ ఏఈ ఉపేందర్ గారు, సోందె గోవింద్ (మాజీ ఉపసర్పంచ్), శ్రీనివాస్ లైన్ మేన్ ,బసవయ్య, సురేష్,ప్రసాద్, లక్ష్మనరావు, వెంకన్న మరియు గ్రామప్రజలు హాజరైనారు.

# 11 అక్రమ ఇసుక డంప్ సీజ్

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా

### రాముల పేట, మేడిపల్లి ఇసుక రీచ్ మూసివేత

### అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### అక్రమ ఇసుక రవాణా పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి , ఆగస్టు-08 అక్షరం న్యూస్**
జిల్లాలో 11 అక్రమంగా ఇసుక డంప్ లను సీజ్ చేసి మూసివేయడం జరిగిందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం ప్రాంతంలో 5 ఇసుక డంప్ లు, మంథని ప్రాంతంలో 3 ఇసుక డంప్ లు, శ్రీరాం పూర్, రామగిరి, ధర్మారం మండలాల్లో ఒక్కో అక్రమ ఇసుక డంప్ మొత్తం 11 అక్రమ ఇసుక డంప్ లను గుర్తించి సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై సంబంధిత సెక్షన్లతో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం జరిగిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పాముల పేట మేడిపల్లి ఇసుక రీచ్ లను శాశ్వతంగా మూసి వేస్తున్నామని అన్నారు.జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకుంటామని, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని కలెక్టర్ అక్రమార్కులను ఆ ప్రకటనలో హెచ్చరించారు.



# మాజీ వైస్ చైర్మన్ కూతురు ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ

### ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్ల పర్యవేక్షణ మెరుగైన సౌకర్యాలు -హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ శ్రీధర్ ని అభినందించిన నూగిల్ల మల్లయ్య

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 08 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు హాస్పటల్లో పెద్దపెల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కూతురు సింధుకు బాబు జన్మించడం జరిగినది ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉండడం డాక్టర్ల పర్యవేక్షణ నిరంతరం జిల్లా హాస్పటల్ సూపర్డెంట్ శ్రీధర్ పర్యవేక్షణతో చాలామంది మహిళలు డెలివరీ కావడం హర్షించదగ్గ విషయం అని పెద్దపల్లి మాజీ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసుకోవడం వృధా ఖర్చు అన్నారు పేద మధ్యతరగతిలో కుటుంబాలకు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యుల సహాయం పొందాలని కోరారు సూపర్డెంట్ శ్రీధర్ కి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం స్వీట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ నల్లల సురేష్ మారుపాటి రవి



ఎండి నదీమ్ కీర్తి రాజయ్య ముక్కెర రాజేశం నక్క సంతోష్ పన్నెంధర్ భూపతి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# గుడుంబా స్థావరాలపై మెరుపు దాడులు

**30 కి పైగా పానకం డ్రంబులు,తయారీ సామాగ్రి ధ్వంసం.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు మండలం. అక్షరం న్యూస్ /ఆగస్టు 8:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత వారం రోజులుగా తెలంగాణ,ఆంధ్రా సరిహద్దుల్లో రెండు రాష్ట్రాల అధికారులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులకు రైతులనుంచి ఫిర్యాదు అందడంతో మెరుపు దాడులు చేసి పెద్ద మొత్తంలో పానకం డ్రంబులు,సారా తయారీ సామాగ్రిని కనుక్కొని ధ్వంసం చేస్తున్నారు.
ఈ క్రమంలో శుక్రవారం భద్రాచలం అబ్కారీ శాఖ సిఐ రహీమునిసాబేగం బృందం ఆంధ్రా,తెలంగాణ సరిహద్దుల్లో మెరుపు దాడులు నిర్వహించి సుమారు 30 కి పైగా పానకం డ్రంబులు, తయారీ సామాగ్రి ధ్వంసం చేసి దగ్ధం చేశారు. ప్రజలు ఎవరు హానికర గుడుంబా సేవించవద్దు అని,తరచూ దాడులు నిర్వహిస్తూనే ఉంటాం అని,తయారి అమ్మకాలు చేసే వారు పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ రహిమున్నిసా బేగం అన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ అలీమ్ కానిస్టేబుళ్లు బాబు, వీరబాబు వారి సిబ్బంది వెంకట్ లు పాల్గొన్నారు, గుడుంబా నివారణ పట్ల అధికారులు తీసుకునే చర్యలపై మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 08 అక్షరం న్యూస్:
రామగిరి మండల బిజెపి నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు కొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో స్థానిక విద్యా సంస్థ లలో వాణి సెకండరీ హై స్కూల్ , కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు,ఉపాధ్యాయులకు, రాఖీలు కట్టి మీరు మాకు రక్ష మేము మీకు రక్షా, మనమందరం దేశానికి రక్ష అనే నినాదంతో రక్షా బంధన్ నిర్వహించడం జరిగింది.సంస్కృతి సాంప్రదాయాలకు మరియు అన్నా-చెల్లెకు అక్క-తమ్ముడికి ఉన్న సంబంధానికి రక్షాబంధన్ ప్రతీక అని అన్నారు. దేశంలోని ప్రతి బాలికకు మరియు యువతులకు ప్రతి ఒక్క యువకుడు రక్షణగా ఉండాలని దేశంలో బాలికలపై, యువతులపై జరుగుతున్న కొన్ని అసాంఘిక సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా స్వీకరించి ఇలాంటి చర్యలు మరల పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పై ఉందని అన్నారు. ముందస్తుగా దేశ మరియు రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల జనరల్ సెక్రెటరీ తొట్ల రాజు, మద్దూరి సాగర్, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, ఆర్ఎస్ఎస్ ఏకలవ్యన్ పులి రాజు, యువ నాయకులు కందుల రమేష్ మైదం సందీప్, రసమల్ల ఆదిత్య, కలికోట రాము పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వీధిలో నిర్లక్ష్యం వహించిన నగరపాలక సంస్థ ఇద్దరు అధికారులను ప్రభుత్వానికి సరెండర్ చేసిన అదనపు కలెక్టర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగష్టు 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ . హనుమంత రావు నాయక్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ లను జిల్లా కలెక్టర్ కు స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ప్రభుత్వానికి సరెండర్ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ తెలిపారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన మొబైల్ అప్లికేషన్ లో సకాలంలో డేటా అప్ డేట్ చేయించడంలో పర్యవేక్షణ లోపం , టి యు ఎఫ్ ఐ డి సి తదితర పథకాలలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించడంలో అలసత్వం కారణంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ . హనుమంత రావు నాయక్ సేవలను సరెండర్ చేస్తూ ఆయన స్థానంలో మరొక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను నియమించవల్సిందిగా పబ్లిక్ హెల్త్ ఇ- మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్ -ఇన్ - చీఫ్ ను కోరినట్లు తెలిపారు.అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టవల్సిన పారిశుధ్య పనులను అమలు చేయడంలో నిర్లక్ష్యంతో పాటు తనకు కేటాయించిన డివిజన్ లలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందినందుకు సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్ ను సరెండర్ చేస్తూ తన స్థానంలో మరొక సానిటరీ ఇన్స్పెక్టర్ ను నియమించాలని సి డి ఎం ఎ ను కోరినట్లు తెలిపారు.

## అగ్నిపథ్, ఎన్.ఎస్.సి.జి.డి పరీక్షల్లో పాసైన జిల్లా అభ్యర్థులకు ఉచిత గ్రౌండ్ శిక్షణ

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-08 అక్షరం న్యూస్**



అగ్నిపథ్, ఎన్.ఎస్.సి.జి.డి పరీక్షల్లో పాసైన జిల్లా అభ్యర్థులకు ఉచిత గ్రౌండ్ శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అగ్నిపథ్ , ఎస్ ఎస్ సి జి డి ఎగ్జామ్ పాస్ అయిన అభ్యర్థులకు ఆగస్టు 10 నుండి ఉచిత గ్రౌండ్ శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉచిత భోజనం ,వసతి సౌకర్యాలు కల్పిస్తామని, 45 రోజులపాటు శిక్షణ ఉంటుందని అన్నారు.అగ్నిపథ్ అభ్యర్థులకు 1600 మీటర్ల పరుగు పందానికి, ఎస్ ఎస్ సి జిడి అభ్యర్థులకు 5 కిలోమీటర్ల పరుగు పందానికి సంబంధించిన శిక్షణ ఉంటుందని, ఈ శిక్షణ తీసుకున్న అభ్యర్థులు ఆర్మీ ఎస్ ఎస్ సి జి డి ఫిజికల్ టెస్ట్ లో పాసై మిలిటరీ పారామిలిటరీ ఫోర్సెస్ లోకి వెళ్లాలనేది లక్ష్యమని , ఈ శిక్షణ జిల్లాకు చెందిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9949725997, 8333044460 నెంబర్ లో సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రొంపికుంటలో ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు

## -చేనేత పద్మశాలీలకు సన్మానం

## -పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ చూపిన పద్మశాలి విద్యార్థులకు సన్మానం, ప్రశంస పత్రాలు అందజేత

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 08 అక్షరం న్యూస్:**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ కమాన్ పూర్ మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. చేనేత కార్మికులకు సన్మానం, గత సంవత్సరం పదవతరగతి ఫలితాలలో ప్రతిభచూపిన ఉమ్మడి కమాన్పూర్ (రామగిరి మరియు కమాన్పూర్) మండల పద్మశాలి విద్యార్థులకు ప్రశంస పత్రాల జ్ఞాపికలు అందజేస్తూ వారిని తల్లిదండ్రులతోసహా ఘనంగా సన్మానించారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలోని పద్మశాలి భవనంలో గత ఐదు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న నిర్వాహకులు, మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు అధ్యక్షతన గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, గుండేటి రాజేష్ , ప్రముఖ కవి, గాయకులు, జిల్లా పద్మశాలి సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి అందె సదానందంతోపాటు పలువురు ముఖ్యతిథులుగా హాజరై ప్రసంగించినారు. మొదట కులదైవం మార్కండేయ పటానికి పూలమాల అలంకరణ, పూజా నమస్కారంతో ప్రారంభించిన ఈ వేడుకలలో జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆరుగురు చేనేత పద్మశాలియులు కుందారపు చంద్రయ్య, శంకరయ్య, రాజయ్య, నర్సయ్య, నామని రాయలింగు, బంగారి గట్టయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ శుభసందర్భంగా 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ సాధించిన రామగిరి మండలంలోని ఐదుగురు పద్మశాలి విద్యార్థులు సిరిపురం వర్షిత బేగంపేట(587), చిప్ప సాత్విక్ సెంటినరీ కాలనీ (581), వొడ్నాల అరవింద్ రాంనగర్-రత్నాపూర్(574), సూరం అక్షిత కల్వచర్ల(573), పులి రేవర్షిని కల్వచర్ల(568), కమాన్పూర్ మండలంలోని ముగ్గురు బండి అక్షర జూలపల్లి(556), కొండి రాకేష్ రొంపికుంట(552), బండి రఘునాథ్ నాగారం(550), వారి తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రాల జ్ఞాపికాలను అందజేయడం జరిగినది. సీనియర్ జర్నలిస్టు, జనం సాక్షి మంథని ఆర్.సి మాటేటి కుమార్, తన డిగ్రీ ముగిసిన వెంటనే మంచి ప్యాకేజ్ తో క్యాప్ జెమినీ కంపెనీలో ఉద్యోగం పొందిన వొడ్నాల ఇందు, సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న పద్మశాలి ఫోటోగ్రాఫర్ కొండి అనిల్, డెకరేషన్ సౌండ్స్ కుందారపు శేఖర్ లను అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ అందరూ చేనేత వస్త్రాలు ధరించి, చేనేతదారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. గత ఐదు సంవత్సరాలనుండి కుందరపు



బాపు ఆధ్వర్యంలో పద్మశాలిలకు అందజేసిన ప్రతిభ పురస్కారాలను గుర్తుచేస్తూ, ప్రతి యేడు ఇలాగే ఆనవాయితీగా నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలద్వారా మన పద్మశాలిల ప్రతిభను గుర్తించి, ఆదరించి ప్రోత్సహించడం, సంఘాలద్వారా ఐక్యత చాటడం చాలా సంతోషాన్నిస్తుందని అన్నారు. అనంతరం నిర్వాహకులు అతిథులను చేనేత తువ్వాలులతో ఘనంగా సన్మానించి గౌరవించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉమ్మడి కమాన్పూర్ మండలం మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్ ఎల్లె శశిరేఖ రామ్మూర్తి, మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు బూర్ల ధనుంజయ, బండారి సదానందం, గూట్ల రమేష్, గుండేటి మూర్తి, పర్ల రమేష్, చిప్ప భాస్కర్, ఎనగందుల శ్రీకాంత్, అనుమ లింగయ్య గార్లతోపాటు బత్తుల సమ్మయ్య, కుందారపు సత్యం, కొండి శంకరయ్య, కుందారపు శంకరయ్య, గుండేటి శంకర్, వేముల వెంకటేశం, రాంపల్లి రవి , సూరం నరయ్య, వొడ్నాల రాధాకిషన్ , రఘుపతి, పుల్లె మల్లేష్, మెరుగు శ్రీనివాస్, ఊరకొండ కనకయ్య, కుందారపు మల్లయ్య, వేముల శ్రీనివాస్, పదాల మల్లేష్ కుందారపు రమేష్, గుండు మధు, మచ్చ అంజయ్యలతో పాటు మండలంలోని పద్మశాలీయులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**.... అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -08 అక్షరం న్యూస్**
జిల్లాలో నిర్వహించు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూలి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను కృష్ణంగా ఆగస్టు 11 సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు.ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందీగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి పి. కరుణాకర్, ఏ సి పి.జి. కృష్ణ , పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

**.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారానికి కృషి**

**రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-08 అక్షరం న్యూస్**
భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో సింగరేణి , ఎన్టిపిసి, జాతీయ రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అవసరంలేని అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయి వెరిఫికేషన్ చేసి పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి అనుమతి రాగానే సదరు దరఖాస్తుల పరిష్కరించాలని అన్నారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో డిస్పోజ్ చేయాలని, ఇక నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం ఉండాలని, సదరు వివరాలు దరఖాస్తు దారుడికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులలో పేదలు, ప్రభుత్వ మార్గదర్శక ప్రకారం అర్హుల జాబితాను సిద్ధం చేసుకోవాలని, భవిష్యత్తులో అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టా జారీ చేసే అంశం ప్రభుత్వం ఆలోచిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్లు తాకట్టు పెట్టి మోసాలకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

**నాలుగు కార్లు, సెల్ఫోన్ సీజ్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగష్టు 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కారు డ్రైవర్ ఒకరు కార్లు తాకట్టు పెట్టి భారీగా మోసాలకు పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి నాలుగు కార్లు, ఒక సెల్ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు.
నిందితులు:. మారుపెల్లి ప్రణయ్ భాస్కర్ (29), ఎల్.బీ.నగర్, గోదావరిఖని
జూపాక పుష్పలత (46), ఎల్.బీ.నగర్, గోదావరిఖని
వనం శ్రీనివాస్ (45), సప్తగిరి కాలనీ, గోదావరిఖని
ఫిర్యాదు వివరాల ప్రకారం, ప్రణయ్ భాస్కర్ డ్రైవర్గా పని చేస్తూ తనకు తెలిసిన వారి కార్లు తీసుకొని, అవి తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్నాడు. ఇలా సుమారు రూ.10 లక్షల వరకు దోచుకున్నాడు. బాధితుడు బోడ తిరుపతి ఫిర్యాదు చేయగా, గోదావరిఖని వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు విచారణలో నాలుగు కార్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం నిందితుడు రిమాండ్కు పంపించబడినట్లు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు.
ఏసీపీ ఎం.రమేష్ సూచనలు:..వాహనాలను తాకట్టు పెట్టే ముందు వారి వివరాలు, కాగితాలు పూర్తిగా పరిశీలించాలి.



అసలు యజమానుల సమాచారం లేకుండా వాహనాలను తాకట్టు పెట్టడం నేరం కాబట్టి, ఇటువంటి వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ఈ కేసులో నిందితుడిని పట్టుకొని ఆస్తుల పునరుద్ధరణ కోసం కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ రమేష్, సదానందం, కానిస్టేబుల్ మధుకర్, రమేష్లను ఏసీపీ ప్రశంసించారు.

## రామగుండం మండల పరిధిలో ట్రాక్టర్/లారీ నకిలీ అక్రమ రవాణా కలకలం

**అక్రమంగా ఇసుక దంపులు వేస్తే కఠిన చర్యలు**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగష్టు 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ట్రాక్టర్లు మరియు లారీల వినియోగం ద్వారా అక్రమ ఇసుక తరలిస్తున్న సంఘటనలపై మండల అధికారులు తీవ్రంగా స్పందించారు. పలు ప్రాంతాల్లో వాహనదారులు మిషనరీ ద్వారా అక్రమ రీతిలో ఇసుకను తవ్వి, రవాణా చేస్తున్న విషయాన్ని అధికారులు గుర్తించారు. ఈ విషయంపై మండల తహసీల్దార్ ఈశ్వర్ స్పందిస్తూ, అక్రమ ఇసుక రవాణా చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ రోజు (08-08-2025) నుండి కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా నిషేధం విధిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తరం జారీ చేశారని తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలు పట్టుబడిన పక్షంలో, సంబంధిత వాహనాలను సీజ్ చేయడంతో పాటు, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామ ప్రజలు, వాహనదారులు ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని, గనుక ఐతే కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేశారు.ప్రజలు సహకరించాలని కోరుతూ, మండల అధికారులు ఈ ప్రకటనను విడుదల చేశారు.

# ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో హెచ్ఎంఎస్ నేత ఉపేందర్ జన్మదినోత్సవం






**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో శుక్రవారం ఎన్టీపీసీ హెచ్ఎంఎస్ నాయకులు సీహెచ్ ఉపేందర్ 66వ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసిన ఉపేందర్ ఆశ్రమంలోని వృద్ధులకు స్వీట్లు పంచారు. అన్నదానం చేసారు. రానున్న చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని 15 రోజుల్లో ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు దుప్పట్లు అందజేస్తానన్నారు. కాగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ తన పుట్టినరోజును అనాథ వృద్ధుల మధ్య జరుపుకోవడం..వారికవసరమైన సామాగ్రిని అందించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షులు పిటి స్వామి, డైరెక్టర్లు సత్తయ్య, లక్కిడి మాధవరెడ్డి, కజాంపురం రాజేందర్, సాంబమూర్తి, మేజిక్ రాజా, చంద్రపాల్, శ్రీధర్, ప్రభాకర్, కొక్కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యూబా ప్రజలకు అండగా ఎన్‌టిపిసిలో సిఐటియు నిధుల సేకరణ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉండాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద కార్మికుల నుండి సంఘీభావ నిధి 2217/- రూపాయలు సేకరించి, జిల్లా కమిటీ ద్వారా రాష్ట్ర కమిటీకి పంపించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా క్యూబా పై అనేక రకాల ఆంక్షలు విధిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తుందని, తద్వారా దేశంలో అనేక పరిశ్రమలు మూతపడుతున్నాయని, మందుల తయారీకి అవసరమైన ముడి సరుకుల కొరత వల్ల అవసరమైన మందుల ఉత్పత్తి చేయలేకపోతున్నారని, ఫలితంగా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఆహారం, ఇంధనం, ముడి సరుకులు అనేకం క్యూబాకు అందకుండా ఆర్థిక దిగ్బంధనాన్ని అమెరికా విధిస్తుందన్నారు. కార్మిక వర్గం ఎప్పుడు అంతర్జాతీయతత్వంతో ఉంటుందని, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మికులు కలిసి క్యూబాపై అమెరికన్ సామ్రాజ్యవాదం విధిస్తున్న ఆంక్షలకు గొంతితుడమే కాకుండా, అక్కడి ప్రజలకు అవసరమైన విద్యుత్తు జనరేటర్స్, మౌలికమైన అవసరాలు తీర్చడానికి రాష్ట్రంలోని కార్మిక వర్గం నుండి సంఘీభావ నిధి సేకరించి పంపించడం జరుగుతుందని తెలిపారు.

సంఘీభావనిధి లో భాగస్వామ్యులైన కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, డి వెంకన్న, బి అజయ్, టి మల్లయ్య, బి శ్రీనివాస్, ఏ చంద్రమౌళి, బి వెంకన్న, ఏం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు రాఖీ సంబరాలు.... విశ్వభారతిలో రాఖీ ఉత్సవాలు...









**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక ఎన్టిపిసి విశ్వభారతి హై స్కూల్లో శుక్రవారం ఘనంగా రాఖీ పండుగ ఉత్సవాలను నిర్వహించారు. ఆగస్టు 9వ తారీకు రాఖీ పౌర్ణమి సందర్భంగా ముందస్తుగా విశ్వ భారతి విద్యా సంస్థలలో అనగా విశ్వభారతి హై స్కూల్, నవోదయ హై స్కూల్ %ఢ% సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ఈ మూడు పాఠశాలలలో చిన్నారి విద్యార్థినీ విద్యార్థులచే రాఖీ పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు మరియు అమ్మాయిలకు రాఖీలను తయారుచేసే పోటీ నిర్వహించారు ఇందులో చిన్నారులు చాలా అందంగా ఆకట్టుకునే విధంగా ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా కొత్త కొత్త రాఖీలను తయారు చేయడం జరిగింది స్కూల్లో ఉన్న అమ్మాయిల చే ప్రతి అబ్బాయికి రాఖీ కట్టించి రాఖీ పండుగకు ఉన్నటువంటి విశేషతను చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ అన్ని పండుగలు ఏదో ఒక దేవుని గురించి దేవత గురించి జరుపుకుంటాము కానీ అన్ని పండుగలలో కంటే రాఖీ పండుగ అనేది ఒక అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక అని అన్నాచెల్లెల గొప్పదనాన్ని వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు చాలా ఉత్సాహంగా తమ క్లాసులో ఉన్నటువంటి అన్నయ్యలు అయినటువంటి అబ్బాయిలకు ప్రేమతో రాఖీ కట్టి అన్నాచెల్లెల గొప్పతనాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమం విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ బందరపు యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో జరగగా చిన్నారులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, పాఠశాల హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, నోయల్ జోసఫ్ సార్ ఆశాలతా మేడం, జగన్, మధుకర్, స్వప్న కుమారి, సునీత, లక్ష్మీ కుమారి %ఢ% శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# జుక్కల్ నియోజక వర్గంలో ఎంపీ సురేష్ షెట్కార్ పుట్టిన వేడుకలు



**మద్నూర్ /ఆగస్టు 08 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

జరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కార్ పుట్టిన వేడుకలు జుక్కల్ నియోజక వర్గం ఘనంగా సామజిక కార్యక్రమాల ద్వారా నిర్వహించడం జరిగింది. శుక్రవారం రోజున ఎంపీ షెట్కార్ పుట్టిన రోజు సందర్భంగా సామజిక సేవాలు బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాషా సెట్, కమల్ కిషోర్ సెట్, రోగస్థుల యొక్క ఆరోగ్య క్షేమాలు తెలుసుకొని వారికి పండ్లు, ఫలాలు పంపిణి చేశారు. ధైర్యంగా ఉండాలని తొందరగా కొలకోవాలని కోరారు. కేక్ కట్ చేసి ఎంపీ పుట్టిన రోజు సంబురాలు నిర్వహించడం జరిగింది. ఉదయం నుండి జహీరాబాద్ సెగ్మెంట్ లోని జుక్కల్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి, అందోల్, నారాయణ్ ఖేడ్, జహీరాబాద్ నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. చరవాణి, ఫేస్ బుక్, ట్విటర్, వాట్సాప్, ఇంస్టాగ్రామ్, స్నాప్ షాట్, సామజిక మధ్యమాలలో ఎంపీ షెట్కార్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కొందరు అన్నదానా కార్యక్రమాల ద్వారా వేడుకలు నిర్వహించడం జరిగింది.

# జాతీయ రహదారిపై కల్వర్టులో చెత్త తొలగింపు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 08:

మండల కేంద్రంలోని వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న కల్వర్టు చెత్త, చెదారం ప్లాస్టిక్ వ్యర్థాలతో మూసుకపోయింది. దీంతో వర్షాలు కురిసినప్పుడల్లా వరద నీరు సాఫీగా కల్వర్టు గుండా వెళ్లక పోవడంతో వర్షపు నీరు జాతీయ రహదారిపై రెండు అడుగుల వరకు నిలిచిపోయి రోడ్డు ప్రమాదాలు జరిగేవి. వర్షపు నీరు రోడ్డుపై నిలువకుండా ఉండేందుకు రఘునాథపల్లి పోలీసులు శుక్రవారం ఎక్స్కవేటర్ సహాయంతో కల్వర్టులో ఇరుక్క పోయిన చెత్త చెదారాన్ని తొలగించే చర్యలను చేపట్టారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు స్వచ్ఛందంగా తీసుకుంటున్న చొరవ ప్రశంసా నీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్ రెడ్డి ఈ సం దర్భంగా పోలీసులను అభినందించారు. కార్యక్రమంలో రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ దూదిమెట్ల నరేష్. ఏఎస్ఐ కట్టమల్లు, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్, హజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి పోస్తున్న మల్లికచెరువు

## పూజలు చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్,కాంగ్రెస్ నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు08:**

మండలంలోని మండేలగూడెం మల్లిక చెరువు నిండి శుక్రవారం మత్తడి పోయడంతో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి తదితరులు సం దర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో బొమ్మకూరు. రిజర్వాయర్ నుండి పది రోజుల పాటు కాలువల ద్వారా గోదావరి జలాలను విడుదల చేయడం వల్ల మండేలగూడెం చెరువు. నిండి మత్తడి పోస్తుండడం శుభాపరిణామమని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నామాల బుచ్చయ్య. తోటకూరి రమేష్, ఉత్తపు సత్యనారయణ, గ్రామ పార్టీ అద్యక్షుడు ద్యాగల రాజశేఖర్, బొల్ల కుమార్,పర్శి రఘుపతి. చంద్రయ్య, ముప్పిడి లక్ష్మణ్, మస్తాన్, పిట్టల వెంకటేష్, శంకరి రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో ముట్టడి - కట్టడి - కార్డెన్ సెర్చ్ నిర్వహణ



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 8/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ జిల్లా ఎస్పీ సుదీర్ రంగనాథ్ కేకన్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం కేసముద్రం పట్టణంలో ముట్టడి - కట్టడి -కార్డెన్ సెర్చ్ నిర్వహించబడింది. ఈ తనిఖీల్లో అనుమానాస్పద ప్రాంతాలను పోలీసులు పటిష్టంగా గాలించారు. గిర్ని తండాలో గుడుంబా తయారు చేయు ప్రాంతాలపై దాడులు చేసి పెద్ద ఎత్తున గుడుంబా తయారు చేయడానికి సిద్ధంగా ఉన్న పానకాన్ని పారపోశారు. అంతేకాక రెండు క్వింటాల నల్ల బెల్లం,50 లీటర్ల గుడుంబా, సరియైన ఆధారాలు లేని 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ అక్రమ వ్యాపారాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రజల భద్రత కోసమే ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు బానిసలై ప్రాణాలు తీసుకోకూడదని, కన్నవారికి కడుపు పోతా మిగిలించకుండా సమాజంలో బాధ్యతగా బ్రతకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి.ఎస్.పి తిరుపతిరావు, సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ఐ మురలీధర్ రాజ్,సెకండ్ ఎస్ఐ కరుణాకర్,స్టేషన్ హౌస్ ఆఫీసర్,సీఐలు,ఎస్ఐలు మరియు స్పెషల్ టీములు పాల్గొన్నారు.

# బైకును ఢీకొట్టిన లారీ.... ఛిద్రమైన మృతదేహం



**కరీంనగర్, తిమ్మాపూర్, ఆగస్టు 08 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలకేంద్రంలో శుక్రవారం ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో ఓ నవ వధువు అక్కడికక్కడే మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... చొప్పదండి మండలం రుక్మాపూర్ కు చెందిన ముద్దసాని అఖిల(22)లకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లొత్తనూరుకు చెందిన చిరుత రాజు(28)తో గత రెండు రోజుల క్రితం వివాహమైంది. కాగా అఖిల బుదవారం వాగేశ్వరి కళాశాలలో పరీక్ష రాసేందుకు భర్తతో ద్విచక్ర వాహనంపై వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో శ్రీ చైతన్య కళాశాల వద్ద వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొట్టి అఖిలపై నుండి వెళ్ళగా తల నుజ్జునుజ్జై అఖిల అక్కడికక్కడే మృతిచెంది భర్త రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఘటనకు సంబంధించి మృతురాలి తండ్రి ముద్దసాని నర్సయ్య ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ సురేందర్ సింగ్ ముల్తానిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కదిరె శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.



# వానాకాలంలో బోడకాకర కూర తింటే ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?



బోడ కాకరకాయ  చూడటానికి గుండ్రంగా, ఆకుపచ్చగా, దానిపైన సుతిమెత్తని పిలకలతో ఉంటుంది. ఈ బోడ కాకరకాయలతో కూర వండితే వచ్చే రుచి గురించి ఎంత చెప్పినా తక్కువే. అయితే బోడ కాకరకాయ కూరతో రుచి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ( ఉన్నాయి. ముఖ్యంగా వానాకాలంలో బోడకాకర కాయ కూర తినడంవల్ల ఆరోగ్యపరమైన లాభాలు చాలా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..బోడ కాకరకాయను ఆరోగ్యపరంగా ఉత్తమమైన కూరగాయల్లో ఒకటిగా చెప్పవచ్చు. ఎందుకంటే చికెన్, మటన్ లాంటి మాంసాహారాల్లో కూడా లభించని పోషకాలు బోడకాకరకాయలో లభిస్తాయి. మరీ ముఖ్యంగా వర్షకాలంలో ఈ పోషకాల మోతాదు ఎక్కువ. అందుకే వర్షాకాలంలో బోడ కాకర తినడంవల్ల వైరల్ ఇన్ఫెక్షన్‌లు దరిచేరవట. బోడకాకరలో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరూ తమ డైట్‌లో బోడకాకరను చేర్చుకోవాలని నిపుణులు చెబుతుంటారు.బోడ కాకరలో ఆరోగ్యానికి అవసరమైన విటమిన్స్, అమైనో ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్స్, పోటాషియం, ఫాస్పరస్ లాంటివి ఉంటాయి. అందుకే వర్షకాలంలో తప్పకుండా బోడకాకరను తినాలని అంటారు. డయాబెటిస్ ఉన్నవారు కూడా వర్షాకాలంలో బోడ కాకరకాయ తినడంవల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బోడకాకరలో గ్లైసెమిక్ తక్కువగా ఉండటంవల్ల మధుమేహులకు మేలు చేస్తుంది.బోడకాకరలో విటమిన్ సీ కూడా పుష్కలంగా ఉంటుంది. అదేవిధంగా ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫాస్ఫరస్ లాంటి వాటిని ఎక్కువ మోతాదులో కలిగి ఉంటుంది. అందుకే బోడ కాకరను తరచూ తినడంవల్ల క్యాన్సర్ లాంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. అంతేగాక బోడకాకర రక్తపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిసుంది. గుండె సమస్యలను కూడా దరిచేరనివ్వదు.బోడ కాకరలో విటమిన్ సీతోపాటు కాల్షియం కూడా పుష్కలంగా ఉంటుంది. దాంతో ఇది ఎముకల బలోపేతానికి బాగా పనిచేస్తుంది. బోడకాకరను వర్షాకాలంలో తినడంవల్ల వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్స్ లాంటి వాటి నుంచి రక్షణ కలుగుతుంది. బోడ కాకరలో ఎక్కువ మోతాదులో పొటాషియం ఉండటంవల్ల రక్తపోటును నియంత్రిస్తుంది. అందుకే బీపీ రోగులకు ఇది మంచి ఔషధమని చెప్పవచ్చు.బరువు తగ్గాలనుకునే వారికి కూడా బోడ కాకర చాలా మంచిది. ఈ బోడకాకరను ప్రతిరోజూ తినడంవల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ఎందుకంటే బోడ కాకరలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దాంతో దీన్ని తరచూ తీసుకోవడంవల్ల త్వరగా కడుపునిండిన భావన కలిగి ఆకలిని నియంత్రిస్తుంది. ఫలితంగా జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.

### రోజుకు ఎన్నిసార్లు భోజనం చేస్తే

# ఆరోగ్యానికి మంచిది..?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ఎంత ముఖ్యమో.. వేళకు తినడం కూడా అంతే ముఖ్యం. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్లు  మినరల్స్ (%వీఱఅవతీశ్రీం%), ఫైబర్ (%ఖీఱఎవతీ%) లాంటి వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం చాలా అవసరం. ఇక రోజుకు ఎన్నిసార్లు తినాలనేది సాధారణ అంశం. దీనికి ఒక ప్రామాణికం అంటూ ఏమీ ఉండదు. నిజానికి రోజుకు ఎన్నిసార్లు తినాలనేది వ్యక్తుల శారీరక స్థితినిబట్టి వేర్వేరుగా ఉంటుంది.సాధారణంగా అయితే ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా ఆహారం తీసుకోవడం సముచితమని వైద్యులు చెబుతున్నారు. అయితే సాధారణ బరువు కంటే తక్కువ ఉన్నవారు, ఏదైనా శారీరక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నవారు రోజుకు నాలుగుసార్లు తినడం మంచిదని అంటున్నారు. డయాబెటిక్ పేషెంట్లు కూడా రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఎందుకంటే వారు ఎక్కువసేపు ఆకలితో ఉంటే సమస్య మరింత పెరుగుతుందని అంటున్నారు.అదేవిధంగా ఊబకాయంతో బాధపడేవారు లేదా సాధారణం కంటే ఎక్కువ బరువు ఉన్నవారు రోజుకు రెండు లేదా మూడుసార్లు తిన్నా తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఇక ఎవరైనా సరే ఆహారంలో అన్ని పోషకాలు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఉదయం అల్పాహారంలో ప్రొటీన్లు, విటమిన్లు సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. మధ్యాహ్నం తక్కువ కేలరీల ఆహారం, సాయంత్రం త్వరగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవాలని అంటున్నారు.అయితే వ్యక్తులు వారి శారీరక స్థితిని బట్టి రోజుకు ఎన్నిసార్లు తినాలో నిర్ణయించుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఎన్నిసార్లు తీసుకున్నప్పటికీ ప్రతిరోజు నిర్ణీత సమయాన్ని పాటించడం మేలని అంటున్నారు. ప్రతిరోజూ నిర్ణీత సమయంలో తినడంవల్ల జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేస్తుందని చెబుతున్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

# జీడిపప్పును రోజూ అసలు ఎంత మోతాదులో తినాలి..?



ఎ జీడిపప్పును చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. దీన్ని అనేక మసాలా వంటల్లోనే కాక తియ్యని వంటకాల్లోనూ వేస్తుంటారు. జీడిపప్పు వల్ల వంటకాలకు చక్కని రుచి వస్తుంది. అయితే జీడిపప్పును తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం చాలా మందికి తెలుసు. కానీ ఈ పప్పును తింటే బరువు పెరుగుతామని భయపడుతుంటారు. జీడిపప్పును వాస్తవానికి ఎక్కువగా తినాల్సిన పనిలేదు. దీన్ని రోజూ గుప్పెడు మోతాదులో లేదా 30 గ్రాముల మేర తింటే చాలు, ఎన్నో లాభాలు కలుగుతాయి. గుప్పెడు జీడిపప్పును తింటే సుమారుగా 160 క్యాలరీల శక్తి లభిస్తుంది. 12 నుంచి 13 గ్రాముల మేర ఆరోగ్యకరమైన కొవ్వులు, 5 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే 9 గ్రాముల పిండి పదార్థాలు కూడా అందుతాయి. జీడిపప్పులో విటమిన్లు కె, బి6, బి1, బి3, బి9 వంటి అనేక రకాల విటమిన్లు లభిస్తాయి. ఈ పప్పులో విటమిన్ ఇ ఉంటుంది. ఇది  శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది.

గుండె ఆరోగ్యానికి..జీడిపప్పులో అనేక రకాల మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా కాపర్, మెగ్నిషియం, జింక్, ఐరన్, ఫాస్ఫరస్, మాంగనీస్, సెలీనియం అధికంగా ఉంటాయి. జీడిపప్పులో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ ముప్పు నుంచి సురక్షితంగా ఉండవచ్చు. జీడిపప్పులో మెగ్నిషియం, ఫాస్ఫరస్, కాపర్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఆస్టియోపోరోసిస్ రాకుండా రక్షిస్తాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.రోగ నిరోధక వ్యవస్థకు..జీడిపప్పులో జింక్ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థకు చెందిన కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. జీడిపప్పులో ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ పప్పు క్యాలరీలను అధికంగా ఇస్తుంది కానీ ఇది తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటుంది. అందువల్ల జీడిపప్పును తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఇందులో ఉండే మెగ్నిషియం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా వాడుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి కూడా జీడిపప్పు మేలు చేస్తుంది. ఇందులో ఉండే ప్రోటీన్ల కారణంగా వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.మెదడు ఆరోగ్యానికి..జీడిపప్పులో కాపర్, ఐరన్, జింక్ అధికంగా ఉండడం వల్ల ఇవి మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. చిన్నారులకు రోజూ ఈ పప్పును తినిపిస్తే వారి మెదడు వికసిస్తుంది. ప్రతిభావంతులుగా మారుతారు. చదువుల్లో రాణిస్తారు. జీడిపప్పులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ముఖ్యంగా ఫినోలిక్ లిపిడ్స్, టోకోఫెరాల్స్, ఫైటో స్టెరాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా జీడిపప్పును రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# షుగర్ పేషెంట్స్..

## ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..?



ఇటీవలి కాలంలో చాలా మంది ప్రధానంగా డయాబెటిస్ బారిన పడుతున్నారు. అదేనండి.. షుగర్ బారిన. ఈ వ్యాధి బారిన పడ్డ బాధితులు ఆహారపు అలవాట్లను లు కావొచ్చు. మరి షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..? అనే విషయం తెలుసుకుందాం.

అన్నంతో పోల్చితే.. చపాతీలు డయాబెటిస్ రోగులకు మంచిదని చెప్పొచ్చు. ఎందుకంటే చపాతీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సో చపాతీలు రక్తంలో షుగర్ లెవల్స్‌ను నెమ్మదిగా పెంచుతాయని చెబుతున్నారు. కాబట్టి డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి చపాతీలు మంచిదే అని సూచిస్తున్నారు. రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది కాబట్టి.. ప్రతి రోజు చపాతీలు తినడం వల్ల లాభాలే ఉన్నాయని చెబుతున్నారు.

మలబద్ధకం నివారణకు..రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడమే కాదు.. మలబద్ధకం నివారణకు కూడా చపాతీలు ఉపయోగపడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలకు ఉపయోగించే గోధుమ పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. దీంతో మలబద్ధకం నివారించడంతో పాటు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

బరువు నియంత్రణకు..బరువు నియంత్రణకు కూడా చపాతీలు దోహదపడుతాయి. ఒక చపాతీలో సుమారు 70 నుంచి 100 కేలరీలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల కడుపు నిండినట్లు అనిపిస్తుంది. తద్వారా ఆకలి వేయదు. దీంతో బరువు తగ్గేందుకు కూడా చపాతీలు సహాయపడుతాయి.

## కేసముద్రం రైల్వే స్టేషన్‌లో రెస్ట్ కోచ్‌కి అగ్ని ప్రమాదం



మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 8/అక్షరం న్యూస్ :-కేసముద్రం రైల్వే స్టేషన్ లో నిన్న గురువారం అర్ధరాత్రి 12:25ని. సమయంలో మూడో లైన్ నిర్మాణ పనుల నిమిత్తం లైన్ కంకర ప్యాకింగ్ మిషన్ సంబంధించిన రెస్ట్ కోచ్ ప్రమాదవశాత్తు కోచ్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కేసముద్రం స్టేషన్ లో నిలిపి ఉంచిన రెస్ట్ కోచ్ లో నలుగురు ఉద్యోగులు నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో నిద్రిస్తున్న వారిలో ఒక వ్యక్తి నిద్రలేచి చూడగా కూచులు నిండుకొని మంటలు కనిపించడంతో నలుగురిని నిద్రలేపి అప్రమత్తం చేయగా ప్రాణాలతో బయటపడ్డారు.ఈ సంఘటన భారీ పేలుళ్లతో స్థానికంగా భయాందోళన ఏర్పడింది.

ఒకపక్క కరెంటు లేని పరిస్థితి, మరోపక్క భారీ వర్షం,సిబ్బంది తక్షణమే ఫైర్ సర్వీస్‌కు కాసిం సమాచారం 100 ద్వారా సమాచారం అందించగా ప్రమాద స్థలానికి ఫైర్ ఇంజన్ రావడంతో ఫైర్ సిబ్బంది మంటలు అదుపు చేసినారు. అయితే ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు. కానీ కోచ్‌కు మాత్రం తీవ్రంగా నష్టం వాటిల్లింది.అగ్ని ప్రమాదానికి గల కారణాలపై రైల్వే అధికారులు విచారణ ప్రారంభించారు. విద్యుత్ లైన్ షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగి ఉండొచ్చని ప్రాథమిక అంచనా అయితే పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడి కానున్నాయి.ఈ భారీ ప్రమాదం నుండి బయటపడిన నలుగురిలో సౌనేల్, రైల్వే టెక్నీషియన్ తాతారావు, రవీందర్, కాసిం ప్రాణాలతో బయటపడ్డారు.స్థానిక పోలీసులు, రైల్వే భద్రతా సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

## శ్రీమహాదేవ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 08: ఆలయాలలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా శ్రావణ శోభ సంతరిం చుకుంది. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి...భక్తులు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి దేవి ప్రత్యేక పూజలు, అర్చనలు, హెూమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీమహాదేవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్దఉపేందర్-రేణుక దంపతులు, గందె వీరయ్య, లగిశెట్టి లింగయ్య, గందె రవి, బెల్దే శ్రీనివాస్, పోకల పోషనాథం. వేదకుమార్, పడకంటి రవీందర్, వినయ్ కుమార్, గందె లిరిల్ కుమార్. ఆలయ అర్చకుడు పిండిప్రోలు శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ వైఖరిని ఖండిస్తూ సిపిఎం నాయకుల నిరసన



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 08: రాజ్యాంగ విలువలను మంట గలుపుతూ బీహర్ రాష్ట్రంలో సుమారు 65 లక్షల మంది ఓట్లను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ వైఖరిని బండిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ము%శీ%దు సిపిఎం నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, పొదల నాగరాజు, కడారి ఐలయ్య, నామాల యాదగిరి, అంబాల మహేందర్. లవకుమార్, ఎల్లేష్. తూడి ఐలయ్య, మనిమ్రాజ్, కుర్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య



చొప్పదండి /కరీంనగర్, ఆగస్టు 08( అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణం లోని జ్యోతినగర్‌కి చెందిన వనపర్తి సంధ్య(27) అనే యువతి పెద్దలు కుదిర్చిన పెళ్లి ఇష్టం లేక శుక్రవారం రోజు ఉదయం వారి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని,ఇట్టి విషయం పై మృతురాలి తండ్రి కనుకయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించిన మహిళలు



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు08(అక్షరం న్యూస్) ఘనంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించిన మహిళలు శ్రావణమాసం సందర్భంగా అష్ట ఐశ్వర్యాలు శుభ సంతోషాలు కలగాలని వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తారు ఈ సందర్భంగా ఓదెల మండలంలో నీ పోత్కపల్లి గ్రామంలోని వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మ్యాడగొని కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం శ్రావణమాసం సందర్భంగా పాఠశాలలో. వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.వరలక్ష్మి వ్రతాల్లో విద్యార్థుల తల్లులు,మహిళ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారి సుందరంగా అలంకరించారు.వేద పండితులు సందీప్ ఆధ్వర్యంలో గణపతి పూజ,వరలక్ష్మి వ్రతం నిర్వహించారు.విద్యార్థులు శ్రద్ధగా వరలక్ష్మి వ్రతం వీక్షించారు. పూజా వేడుకల్లో మడక మాజీ సర్పంచ్ మ్యాడగొని కొమురయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మ్యాడగొని కిషన్ గౌడ్ మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని పాఠశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నామని, వరలక్ష్మి వ్రత విశిష్టతను మహిళామూర్తులకు తెలియజేయాలన్న ఉద్దేశంతో పాఠశాలలో వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. విద్యార్థులకు ఆధ్యాత్మికను, తెలుగు సాంప్రదాయాలు, తెలుగు పండుగలు విశిష్టతను తెలియజేసేందుకు వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సెంటర్ వద్ద సిపిఐ (ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన




మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 8/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలం అంబేద్కర్ సెంటర్లో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు నిరసిస్తూ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ చాగంటి కిషన్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం పక్షపాతం లేకుండా వ్యవహరించకుండా పాలక పార్టీ బిజెపికి తాబేదారుగా మారి బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని హననం చేయడం అని, ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రజలందరు మద్దతు తెలియజేయాలన్నారు.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న,అల్పుగొండ. సావిత్ర,నీరుటి. జలంధర్, జల్లే జయరాజ్,సోమరపు ఎల్లయ్య, ఇస్లావత్ పతాని, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 08 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పంపిణీ చేశారు.గత ప్రభుత్వం చేయలేని పనులు కాంగ్రెస్ చేస్తుండగా అక్కసుతోనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని, మంచి పనులను కూడా మెచ్చుకోలేని సంస్కారులు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు.గతంలో లాగా కాకుండా అర్థిక సహాయాలను సత్వరమే అందజేస్తూ బీఆర్ఎస్ హయాంలోని దరఖాస్తులకు కూడా ఆర్థిక సహాయాలు మంజూరు చేయిస్తున్నామని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి తుమ్మేనపల్లి శ్రీనివాసరావు, నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి,గోగూరి నరసింహారెడ్డి,బండారుపెల్లి లక్ష్మణ్,మార్క రాములు, బుదారపు శ్రీనివాస్,మాచర్ల అంజయ్య గౌడ్, పోలు రాము, రమేష్, ముప్పిడి సంపత్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, ఎలుక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు




ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 08(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని వివిధ గ్రామాలలో మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న ముదిరాజ్ ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూస్వాతంత్ర సమరయోధుడు, నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు చేసిన యోధుడు అని పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర అని పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన వీరుడు అన్నారు. పేదప్రజలకు దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్ గా సుపరిచితుడని కానీ రాబిన్‌హుడ్ లాగా పండుగ సాయన్న కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టేవాడన్నారు. సాయన్న 1840 నుంచి 1900 మధ్య కాలానికి చెందినవాడని, అతని తల్లి సాయమ్మ, తండ్రి అనంతయ్య అతను తెలంగాణలోని మహబూబ్ నగర్‌కు దగ్గర నవాబ్‌పేట మండలం, మెరుగోనిపల్లె గ్రామానికి చెందినవాడని అతను గ్రామీణ క్రీడల్లో ఆరితేరినవాడని 20 కేజీల గుండును అవలీలగా ఒక్కచేత్తో లేపే వాడట. ఎద్దులబండిని ఒక్క చేతితో లేపి విసిరేవాడుఅనీ,అతను పేదవర్గాలకు సహాయం చేసే వ్యక్తిగా గుర్తింపు పొందినప్పటికీ ఆధిపత్య వర్గాల వాళ్లు బందిపోటుగా అతనిని చిత్రించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలితో అలమటించే ప్రజల కోసం సంపన్నుల ఇళ్లపై పడి గోదాములు పగులగొట్టి ధాన్యం బస్తాలు బైటకు తెచ్చి పంచిపెట్టాడు సాయన్న అన్నారు. సొంతంగా ఆయుధాలు తయారుచేసుకుంటు ఒక దళాన్ని ఏర్పాటు చేసుకున్నాడని తెలిపారు.

## అవయవ శరీర దానానికి నేను సైతం అన్న వ్యక్తిని అభినందించిన ఫౌండేషన్ సభ్యులు



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు08(అక్షరం న్యూస్)

తను మరణించిన తర్వాత తన శరీరాన్ని అవయవాలను దానం ఇస్తానని ముందుకు వచ్చిన వ్యక్తిని అభినందించిన సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు మరియు ఆకుల మహేందర్ ఈ సందర్భంగాఓదెల గ్రామానికి చెందిన కనికిరెడ్డి మల్లేష్ శరీర దానానికి అంగీకారం తెలుపుతూ సంతకం. చేసిన పత్రాన్నిఅభినందనలు తెలిపిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, డాక్టర్ భీష్మాచారి.. శుక్రవారం వరలక్ష్మి శుక్రవారం పురస్కరించుకుని ఓదెల నివాసి కనికిరెడ్డి మల్లేష్ , తన మరణానంతరం ఉపయోగపడే దేహం మట్టిలో వృదా పోనీయకూడదని తలచి,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారిని సంప్రదించారు.అప్పుడు దానికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేయగా,మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ చేతుల మీదుగా అభినందన పత్రం,ఐడి కార్డు అందించినారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ కాళోజి నారాయణరావు తాను జీవించినంత కాలం సమాజోద్ధరణకు పాటుపడి, మరణానంతరం తన నేత్రాలు శరీరం దానం చేసి మానవ మనుగడకు తోడ్పడి ఆదర్శంగా నిలిచారని,..ఆయన స్ఫూర్తితో మన ఓదెల నివాసి కె.మల్లేష్ శరీర దానానికి ముందుకు రావడం శుభ పరిణామం, స్ఫూర్తి దాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి.క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు,క్యాతం మల్లేశం,మేరుగు సారంగం, తుమ్మ మధుకర్ గోలి చంద్రమౌళి. తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నివాసం డిల్లీలో బీసీ నేత రాచర్ల రాములు



మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 8/అక్షరం న్యూస్ :-42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ఎన్నికల కన్వీనర్ రాచర్ల రాములు ధన్యవాదాలు తెలిపారు.ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో బీసీ రాజ్యాధికార సమితి ప్రధాన బృందంతో కలిసి జరిగిన సమావేశం చాలా విజయవంతంగా కొనసాగింది అని బీసీ రాజ్యాధికార సమితివ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు స్పష్టమైన రోడ్ మ్యాప్ ను రూపొందించడం, అలాగే ఈ చారిత్రాత్మక కార్యానికి జాతీయ పార్టీల మద్దతును సంపాదించడాన్ని ముఖ్య మంత్రిని మేము అభినందించాము.బీసీ సమాజ ఆశయాల పురోగతికి తన దృఢమైన కట్టుబాటుతో, దూరదృష్టితో నాయకత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేము హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరేందర్, రాష్ట్ర యువ నాయకులు సాయి కిరణ్ పొడకంటి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల్ని భ్రమల్లో ఉంచి దోపిడీని కొనసాగిస్తున్న బూర్జువా రాజకీయాలు

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 8 ఆగస్టు/ అక్షరం న్యూస్: బుర్జ్వా రాజకీయ పార్టీలు కార్మికులను భ్రమల్లో వుంచి దోపిడీని యదేచ్ఛగా కొనసాగిస్తున్నాయి. దోపిడీ రాజకీయాల గుట్టును సమర్ధవంతంగా ఎదిరించాలని అందుకు కార్మిక వర్గానికి అవసరమైన రాజకీయ చైతన్యాన్ని అందించవలసిన బాధ్యత సిపిఎం పార్టీ పైన ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబు పేర్కొన్నారు. కార్మిక రంగంలో పనిచేస్తున్న సిపిఎం నాయకులు ,కార్యకర్తల జిల్లా విస్తృత సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి అధ్యక్షతన మంచి కంటి భవన్లో జరిగింది. ఈ సమావేశంలో సాయిబాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మతోన్మాద సిద్ధాంతాన్ని ఉపయోగించి కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. కార్మికుల సమస్యలకు కష్టాలకు కర్మ సిద్ధాంతానని జోడించి ప్రభుత్వం యదేచ్ఛగా తన దోపిడీ విధానాలను కొనసాగిస్తుందని విమర్శించారు .సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గాన్ని సంఘటితం చేయడం ద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టిస్తున్న అన్ని రకాల దోపిడీలను ప్రతిఘటించే శక్తి కార్మిక వర్గానికి వస్తుందని సాయిబాబు పేర్కొన్నారు. కార్మికులను విప్లవ రాజకీయాల వైపు నిలబడే విధంగా అవసరమైన రాజకీయ, సామాజిక, సాంస్కృతిక చైతన్యాన్ని ప్రత్యేకంగా అందించవలసిన బాధ్యత కార్మిక వర్గ పార్టీ అయినా సిపిఎం పై ఉందని సాయిబాబు పేర్కొన్నారు. ఆ దిశగా ట్రేడ్ యూనియన్ రంగంలో పనిచేస్తున్న సిపిఎం కార్యకర్తలు, నాయకులు మరింత సమర్థవంతంగా కార్మికులకు ఆర్థిక, సామాజిక సాంస్కృతిక రంగాల్లో మార్క్సిస్టు చైతన్యాన్ని అందించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ ఆర్థిక విధానాల దోపిడీ మతోన్మాద విచ్ఛిన్నకర విధానాలు ఏకకాలంలో కార్మికులపై దాడి చేస్తున్నాయని పేర్కొన్నారు. వాటిని ప్రతికటించడానికి సమరశీల పోరాటాలే ఏకైక మార్గమని అన్నారు. లేబర్ కోడ్ లు తీసుకురావడం ద్వారా పెట్టుబడిదారీ దోపిడీకి కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేయడమే కేంద్ర బిజెపి ప్రభుత్వ లక్ష్యంగా ఉందని సాయిబాబు విమర్శించారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దేశ శ్రామిక వర్గ ప్రజల ప్రయోజనాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం విస్మరిస్తుందని సాయిబాబు విమర్శించారు. అమెరికన్ సామ్రాజ్య వాదం దేశ ఆర్థిక వ్యవస్థను పతనం చేసే దిశగా పన్నులు విధిస్తున్నప్పటికీ మోడీ ప్రభుత్వం నోరు మెదపకపోవడం దుర్మార్గమని విమర్శించారు. అమెరికా ఆర్థిక విధానాలకు లొంగిపోతున్న భారత ప్రభుత్వ వైఖరి దేశ ఆర్థిక వ్యవస్థ పతనానికి కారణంగా మారుతుందని పేర్కొన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం ద్వారా మోడీ సంపన్నుల సేవలో తరిస్తున్నాడని విమర్శించారు. వ్యక్తిగత విశ్వాసాలను, మత క్రతువులను, పండుగలను తన రాజకీయ ప్రయోజనాల కోసం బిజెపి వాడుకుంటుందని ఈవిషయాలలో కార్మిక వర్గం అపరమత్తంగా ఉండవలసిన అవసరం ఉందని సాయిబాబు పేర్కొన్నారు. కార్మిక వర్గంలో మార్క్సిస్టు పార్టీని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని అప్పుడు మాత్రమే కార్మిక వర్గం చేస్తున్న పోరాటాలు సఫలీకృతం అవుతాయని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ప్రతిగటించేపోరాటాలను ఉధృతం చేయాలన్నారు. ఈ మావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా. వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్ రాష్ట్ర నాయకులు బి మధు కార్మిక రంగంలో పనిచేస్తున్న పార్టీ నాయకులు జి పద్మ, నభి పిట్టల అర్జున్ గద్దల శ్రీను కె సత్య బివెంకటరాజు భూక్యా రమేష్ నిమ్మల మధు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎస్ అండ్ పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు పాత ఖాకి యూనిఫామ్ నే కొనసాగించాలి

- డ్రెస్ అలవెన్స్ 6000 రూపాయలు. సింగరేణి యాజమాన్యమే భరించాలి.
- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్య రమేష్ డిమాండ్.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 8 ఆగస్టు/ అక్షరం న్యూస్ : సింగరేణిలో పనిచేస్తున్న ఎస్ అండ్ పిసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కు ప్రస్తుతం ధరిస్తున్న ఖాకీ యూనిఫామ్ నే కొనసాగించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రకాశం స్టేడియంలో జరిగిన ఎస్ అండ్ పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ వద్ద జరిగిన సమావేశంలో భూక్య రమేష్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫామ్ నే ధరిస్తున్నారని అన్నారు . ఖాకీ యూనిఫాం లో పట్ల నిజాయితీ ,నిబద్ధత, రక్షణ కలిసి ఉంటాయని ఖాకీ యూనిఫామ్ నే కొనసాగించడం వల్ల మరింత బాధ్యత పెరుగుతుందని ఆయన అన్నారు . ప్రైవేటు సెక్యూరిటీ సంస్థ బడా కాంట్రాక్టర్ ల సొంత పెత్తనాల వల్ల రంగులు మార్చి యూనిఫామ్లను అందించే పద్ధతిని విరమించుకోవాలని భూక్య రమేష్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో సింగరేణి సి అండ్ ఎండి ని త్వరలోనే కలుస్తామన్నారు. సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని అందజేసి యూనిఫామ్ నీ కాపాడుకుంటామని ఆయన అన్నారు . సింగరేణి సంస్థ మనుగడ కోసం రక్షణలో భాగంగా ఎస్ అండ్ పిసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు చేస్తున్న సేవలు కష్టతరంతో కూడుకున్నప్పటికీ బాధ్యత కలిగిన కార్మికులుగా కొనసాగుతున్నారని ఈ సందర్భంగా సెక్యూరిటీ గార్డులను ఆయన అభినందించారు. సింగరేణి రక్షణకు సైనికుడిగా పని చేస్తున్న ఎస్ అండ్ పి సి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫామ్ ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూనిఫామ్కి అలవెన్స్ 6000 సింగరేణి యాజమాన్యమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ,క్రాంతి ,రాజేందర్, రవి చందు ,గణేష్ ,భాస్కర్ మరియు ఎస్ ఎన్ పి సి సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట

### నిషేధిత ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న సుప్రీం

న్యూఢిల్లీ,ఆగస్ట్8అక్షరం న్యూస్

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికిఊరట దక్కింది. గంతలో విధించిన నిషేధ ఉత్తర్వులను సుప్రీం వెనక్కు తీసుకుంది. హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన ఉత్తర్వులను ఉప సంహరించుకుంటున్నట్లు పేర్కొంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచేస్తుందని జస్టిస్ పార్దివాలా పేర్కొన్నారు. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు సంబంధించిన కేసులో రి-టైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధించేందుకు ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్యవేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అందుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలుచేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

## వరములిచ్చే వరలక్ష్మీ దేవికి ప్రత్యేక పూజలు



మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 8/అక్షరం న్యూస్ :-కేసముద్రం పట్టణంలో శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని శుక్రవారం వాస్తు జ్యోతిష్య పురోహితులు బ్రహ్మశ్రీ తాడూరు ఉమేష్ శర్మ వేదమంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా వరలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరలక్ష్మి వ్రతం శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని తెలిపారు.వరలక్ష్మీ దేవి సంపద ,శ్రేయస్సు ,ఐశ్వర్యం, ప్రసాదిస్తుందని, ఈ పండుగను వరలక్ష్మి వ్రత మును ముఖ్యంగా స్త్రీలు జరుపుకుంటారు.తమ కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం దీర్ఘసుమంగళీగా ఉండటం కోసం అమ్మవారిని ప్రార్థిస్తారని తెలిపారు.వరలక్ష్మి దేవిని పూజించడం వల్ల అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకమని,వరలక్ష్మీ వ్రతం యొక్క విశేషాలను వ్రతకథ భక్తులకు వివరించారు.

## మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

### భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు

వాషింగ్టన్,ఆగస్ట్8అక్షరం న్యూస్

భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్- అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు.అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

## భారత్ వ్యూహాత్మక అడుగులు

- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోవల్ భేటీ
- తాజా పరిణామాలపై ఇరు నేతలుచర్చ

మాస్కో,ఆగస్ట్8(అక్షరం న్యూస్


గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొంటోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్-రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడింది. ఒక రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం అదనపు సుంకం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఈ మీటింగ్ జరిగింది. దీంతో భారత్ ఉత్పత్తులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఎందుకంటే, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం. ఈ సుంకాల విషయంలో అమెరికా ఒక షరతు కూడా పెట్టింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇప్పుడు నాలుగో ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ యుద్ధాన్ని శుక్రవారం నాటికి రష్యా ఆపకపోతే రష్యా చమురు కొనే దేశాలపై ఆంక్షలు డబుల్ చేస్తామని అమెరికా హెచ్చరించింది. ఈ కొత్త సుంకాలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. మొదటి 25 శాతం ఆగస్టు 7 నుంచి, మరో 25 శాతం 21 రోజుల తర్వాత. అయితే, చర్చల ద్వారా ఏదైనా మార్పు వస్తే మాత్రం ఈ పరిస్థితి మారే అవకాశం ఉంది. అమెరికా ఈ నిర్ణయంతో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఈ సుంకాలను అన్యాయం, ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. భారత ఆర్థిక స్వాతంత్రాన్ని కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అమెరికా కూడా రష్యా నుంచి యురేనియం, పల్లాడియం, ఎరువులు దిగుమతి చేసుకుంటు-ందని, దీన్ని డబుల్ స్టాండర్డ్స్ అనకూడదా? అని విమర్శించారు.మరోవైపు అజిత్ దోవల్, రష్యా సెక్యూరిటీ- కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమావేశంలో పుతిన్ ఈ ఏడాది భారత్‌కు రానున్నారని, తేదీ త్వరలో ఖరారు అవుతుందన్నారు. ఈ సందర్శన గురించి భారత్ చాలా ఉత్సాహంగా ఉందని, గతంలో జరిగిన భారత్-రష్యా సమావేశాలు రెండు దేశాల సంబంధాల్లో కీలకమైనవని దోవల్ అన్నారు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

## లారెన్స్ బ్రదర్స్ బుల్లెట్ బండి




ట్యాలెంట్ పవర్‌హౌస్‌గా పేరుగాంచిన రాఘవ లారెన్స్, ఆయన తమ్ముడు ఎల్విన్ కలిసి లీడ్ రోల్స్‌లో నటించిన తాజా చిత్రం 'బుల్లెట్టు- బండి'. మిస్టరీ, క్రైమ్, యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తమిళ చిత్రం డైరీ ఫేం దర్శకుడు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహించారు. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ బ్యానర్‌పై కతిరేసన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో, తెలుగు అమ్మాయి వైశాలి రాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా సినిమా మేకర్స్ శుక్రవారం టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే మొదటి షాట్ నుంచే కథలోకి లాగేసే రీతిలో కట్ చేయబడింది. విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉండగా, శ్యామ్ సిఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీ-జర్ మొత్తానికి ప్రధాన హైలైట్‌గా నిలిచింది. గతేడాది 'జిగర్తాండా డబుల్ ఎక్స్' సినిమాతో మంచి విజయాన్ని సాధించిన లారెన్స్, ఈ చిత్రంతో కూడా హిట్ కొట్టడం ఖాయమనే హైప్ క్రియేట్ అయ్యింది. మరో విశేషం ఏమిటంటే, రియల్ స్టార్, స్వర్గీయ శ్రీహరి భార్య డిస్కో శాంతి ఈ మూవీతో చాలాకాలం తర్వాత రీ-ఎంట్రీ- ఇస్తున్నారు. అలాగే టాలీవుడ్ కమెడియన్ సునీల్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు, అయితే అతని డబ్బింగ్ కొంచెం భిన్నంగా అనిపిస్తోంది. మొత్తానికి మంచి బజ్ క్రియేట్ చేసింది.

## సుధీర్ బాబు జటాధార




'జటాధర'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు సుధీర్‌బాబు . ఆయన హీరోగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వెంకట్ కల్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రానుంది. విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యత ఉన్న చిత్రమిది. సోనాక్షి సిన్హా కథానాయిక. తాజాగా ఈ సినిమా టీ-జర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. ఇందులో సోనాక్షి పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. దురాశకు, త్యాగానికి మధ్య జరిగే పోరాటాన్ని చూసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని చిత్రబృందం పేర్కొంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

## కాంతారా నుంచి కనకవతి పరిచయం




కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకె క్కుతున్న తాజా చిత్రం 'కాంతార చాప్టర్ -1. 2022లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన 'కాంతార' సినిమా కు ప్రీక్వెల్ గా ఈ సినిమా వస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఈ సినిమాలో నటిస్తున్న కథానాయక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేశారు మేకర్స్. రుక్మిణి వసంత్ ఇందులో కనకవతిగా కనిపించబోతున్నట్లు- ప్రకటించారు. ంబాలే ఫిల్స్మ్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

# వార్-2..కూలీపై సర్వత్రా ఆసక్తి

### హీరోల ఎంట్రీపై ఉత్కంఠ కలిగించేలా మేకింగ్

ఎన్టీఆర్ వార్-2. రజనీకాంత్ కూలీ చిత్రాలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ రెండూపోటీగా విడుదలవుతున్నాయి. సినిమా స్టార్ కాగానే హీరో కనిపించే విధానానికి చెక్ పెట్టేస్తున్నారు మేకర్స్. గతంలో ఓ స్పెషల్ సాంగ్ లేదా ఓ చిన్న ఎలివేషన్లతో హీరో ఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం మినిమం అరగంట గ్యాప్ ఉండాల్సిందే. ఈ మధ్య సలార్, కల్కిలో అరగంట తర్వాతే యంగ్ రెబల్ స్టార్ దర్శన భాగ్యం లభించింది.. జస్ట్ కటౌట్ కనిపిస్తే చాలు అనుకుంటు-న్న ఫ్యాన్స్. ఈ గ్యాప్ పెద్దగా లెక్క చేయడం లేదు. ఇప్పుడు కూలీ, వార్ 2లో రజనీకాంత్, జూనియర్ ఎంట్రీ- కూడా ఇలాగే ఎ÷-లాన్ చేసినట్లు- టాక్ నడుస్తోంది. కూలీలో రజనీకాంత్ స్క్రీన్ పై కనిపించేంది మూవీ స్టార్ట్ అయిన గంట తర్వాత అన్నది బజ్ నడుస్తోంది. ఈ గంటలోనే మిగిలిన క్యారెక్టర్లన్నింటినీ చూపించబోతున్నాడట లోకేశ్ కనగరాజ్. అటు- బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమౌతున్న తారక్ కూడా -టైటిల్ కార్డ్స్ పడిన అరగంట తర్వాతే కనిపించబోతున్నాడట. వార్ 2లో హృతిక్-తారక్ ఫేస్ ఆఫ్ అండ్ సాంగ్ స్క్రీన్ తగలబడి పోతాయంటున్నారు బాలీవుడ్ క్రిటిక్స్. ఇలా హీరోలను సినిమా స్టార్టయిన అరగంటకు, గంటకు చూపించి ప్రేక్షకుడికి అ-టె-న్షన్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఏదేమైనా తమ ఫేవరేట్ హీరోల కోసం ఎంత సేపేనా వెయిట్ చేసేందుకు రెడీగానే ఉన్నారు డై హార్ట్ ఫ్యాన్స్. రెండు హై ఆక్టేన్ మూవీస్ కూలీ, వార్ 2 బాక్సాఫీస్ దగ్గర బిగ్గెస్ట్ వార్‌కు రెడీ అవుతున్నాయి. రెండూ తెలుగు సినిమాలు కాదు కానీ అలా అని పొరుగు సినిమాలనీ తీసేయలేం. ఎందుకంటే ఇద్దరు టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్ హీరోలు నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్రాల్లో భాగం కాబోతున్నారు. సో మన సినిమాలుగా రిసీవ్ చేసుకుంటున్నారు టాలీవుడ్ ఆడియన్స్. మరి ఆగస్టు 14న ఏ సినిమా హిట్ టాక్ తెచుకుంటుందో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సౌండ్ చేస్తుందో లెట్స్ వెయిట్.



# బుల్లితెరకు స్మృతి రీ ఎంట్రీ

### ఒక్కో ఎపిసోడ్‌కు 14 లక్షల భారీ పారితోషికం



కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నటి స్మృతి ఇరానీ ప్రస్తుతం ప్రధాన పాత్రలో నటిస్తున్న హిట్ ధారావాహిక 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2' తో బుల్లితెరపై రీ ఎంట్రీ ఇచ్చారు. ఈ సీరియల్ కోసం ఆమె ఒక్కో ఎపిసోడ్‌కు రూ.14 లక్షల వరకు పారితోషికం తీసుకున్నట్లు వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. అయితే ఇప్పటికే ఈ విషయంపై సోషల్ మీడియాలో చర్చలు జరగడంతో, స్మృతి ఇరానీ ఈ రెమ్యునరేషన్ గురించి ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. నేనే బుల్లితెరలో అందరికంటే ఎక్కువ పారితోషికం పొందుతున్న నటిని. గతంలో ఈ సీరియల్ ప్రేక్షకాదరణతో పాటు- రేటింగ్ పరంగానూ టాప్ స్థాయిలో ఉండేది. అలాంటప్పుడు నటీ-నటు-లకు కావలసిన మేర పారితోషికం అందించడం సహజం. మేము కాంట్రాక్టర్లతో మాట్లాడుకోని ఒప్పందాలు చేసుకుంటాం.

నేను యూనియన్ సభ్యురాలిని కాబట్టి, నాకు కూడా ఒక నంబర్ ఉంటుంది. దాని ఆధారంగా పారితోషికం తీసుకుంటాను. నేను ఇతర నటీనటులను ఓడించానని చెప్పవచ్చు. అందుకే నన్ను చూసి చాలా మంది స్ఫూర్తి పొందుతారు. ఇది కేవలం నటన మాత్రమే కాదు, ఓ బాధ్యత కూడా' అని తెలిపింది. కానీ ఎంత తీసుకుంటుందో నెంబర్ మాత్రం చెప్పలేదు. దాదాపు 25 సంవత్సరాల క్రితం 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ' ధారావాహికలో తులసి పాత్ర ద్వారా స్మృతి ఇరానీ పాపులారిటీని అందుకున్నారు. 2000 జూలైలో ప్రారంభమైన ఈ సీరియల్ 2008 నవంబరు వరకూ విజయవంతంగా ప్రసారం అయింది. ఆ సమయంలో స్మృతి ఇరానీ తులసి పాత్రకు పలు అవార్డులు, విశేషాలాభాలు దక్కించుకున్నారు. ఇక ఇప్పుడు అదే సీరియల్‌కు రెండో భాగంగా 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2' జియో సినిమా, స్టార్‌ప్లస్ ఛానెల్లలో ప్రసారం అవుతోంది. ఇక ఈ భారీ పారితోషికంతో స్మృతి ఇరానీ బుల్లితెరపై తన కీ రీ ఎంట్రీ-ని ఘనంగా సెలబ్రేట్ చేస్తున్నారు. అభిమానులు కూడా ఈ సీరియల్‌కు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 17 ఏళ్లకే కెప్టెన్.. వరల్డ్ రికార్డు నమోదు!

టీమిండియాలో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశి రికార్డుల గురించే ఇటీవల కాలంలో ఎక్కువగా చర్చ జరిగింది. అయితే, క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించిన మరొక యువ కెప్టెన్ జాక్ వుకుసిక్ గురించి తెలుసుకుందాం. ఈ యువ క్రికెటర్ ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. టీనేజ్ క్రికెటర్లు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టడం అనేది ఇప్పుడు సర్వసాధారణం. అయితే, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టడం అనేది చాలా అరుదు. ఇప్పుడు జోక్ వుకుసిక్ అనే 17 ఏళ్ల యువ క్రికెటర్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అతి చిన్న వయసులో కెప్టెన్సీ పగ్గాలు చేపట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు. జోక్ వుకుసిక్ అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్సీ చేసిన అతి చిన్న వయసు ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. కేవలం 17 సంవత్సరాల 311 రోజుల వయసులో క్రొయేషియా తరపున సైప్రస్‌పై కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి ఈ రికార్డును సాధించాడు. 2022లో ఫ్రాన్స్ కెప్టెన్ నోమాన్ అమ్జాద్ (18 ఏళ్ల 24 రోజులు) పేరిట ఉన్న రికార్డును జోక్ బద్దలు కొట్టాడు. కొద్ది రోజుల క్రితం, వైభవ్ సూర్యవంశీ అనే 14 ఏళ్ల యువ క్రికెటర్ టీ20ల్లో అతి చిన్న వయసులో సెంచరీ చేసి రికార్డు సృష్టించాడు. అదే విధంగా, జోక్ వుకుసిక్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లోనే కాదు, టీ20లలో కూడా కెప్టెన్సీ చేసిన అతి చిన్న వయసు క్రికెటర్‌గా నిలిచాడు. వైభవ్ సూర్యవంశీ చిన్న వయసులో సెంచరీ సాధిస్తే, జోక్ వుకుసిక్ చిన్న వయసులో కెప్టెన్‌గా నిలిచి రికార్డు నెలకొల్పాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత చిన్న వయసులో కెప్టెన్సీ చేసిన రికార్డు గతంలో పాకిస్తాన్ ఆటగాడు తైమూర్ అలీ పేరిట ఉండేది. అతను 2009లో 17 ఏళ్ల 358 రోజుల వయసులో క్వెట్టా బియర్స్‌కు కెప్టెన్సీ చేశాడు. 16 సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఆ రికార్డును జోక్ వుకుసిక్ బద్దలు కొట్టాడు. ఈ యువ క్రికెటర్ భవిష్యత్తులో కూడా ఇలాంటి అద్భుతాలు సృష్టిస్తాడని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# చిత్రీకరణలు ఆపాల్సిందే

**తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం**


సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంపై నిర్మాతలు ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో తెలుఘు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎలాంటి చిత్రీకరణలు చేయొద్దని నిర్మాతలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్ ఫెడరేషన్ యూనియన్ల తో ఎవరూ సంప్రదింపులు చేయొద్దని తెలిపింది. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.స్టూడియోలు, ఔట్ డోర్ యూనిట్లు- అనుమతి లేకుండా ఎలాంటి సేవలు అందించవద్దు. ఈ ఆదేశాలను నిర్మాతలు, స్టూడియో యజమానులు తీవ్రంగా పరిగణించాలి. తెలుగు సినీ పరిశ్రమలోని 24 విభాగాల ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్లు ఏకపక్షంగా సమ్మెకు పిలుపునివ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. చర్చలు, సంప్రదింపులకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు దూరంగా ఉండాలి. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.

## విడుదలకు సిద్ధమవుతున్న అఖండ-2




నందమూరి నటసింహం బాలకృష్ణ- మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'అఖండ 2' పై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. సింహ, లెజెండ్, అఖండ వంటి ఘన విజయాల తర్వాత ఈ జోడీ మరోసారి స్క్రీన్ మీద అదరగొట్టేందుకు సిద్ధమవుతోంది. అఖండ 2 చిత్రం 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'అఖండ' కు సీక్వెల్ కావడం విశేషం. ఆ చిత్రంలో బాలయ్య పోషించిన అఘోర పాత్ర, బోయపాటి మాస్ మేకింగ్, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఆ ఫార్ములాను మరింత పవర్‌ఫుల్‌గా స్క్రీన్ మీదకి తీసుకురావాలని బోయపాటి తెగ కష్టపడుతున్నారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో ప్రగ్యా జైశ్వాల్, సంజయ్ దత్, ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్, జగపతిబాబు, హర్షాలీ మల్హోత్రా వంటి తారాగణం కనిపించనున్నారు.

## మళ్లీ లైన్‌లోకి వచ్చిన అనుపమ పరమేశ్వరన్



టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్ అయిన అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది. -టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డి-టె-క్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కండ్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది.

# ఆసియాకప్‌లో పలువురు ఆటగాళ్లు ఆడటంపై సందిగ్ధత!?

ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భారత్ అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించిన సంగతి తెలిసిందే. 2-2తో సిరీస్ సమం చేయడంతోపాటు సిరీస్ లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఓవరాల్ గా 33 సెషన్లలో భారత్ ఆధిక్యం దక్కించుకోగా. ఇంగ్లాండ్ కేవలం 21 సెషన్లకే పరిమితమైంది. మరో 18 సెషన్లలో ఇరుజట్లు ఉమ్మడిగా ఆధిక్యంలో నిలిచాయి. అయితే ఈ సిరీస్ లో విశేషంగా రాణించిన కొంతమంది భారత స్టార్లు వచ్చే నెల నుంచి జరగబోయే ఆసియాకప్ లో ఆడటం లేదు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ఇంగ్లాండ్ పై 3 టెస్టులు మాత్రమే ఆడిన బుమ్రా.. 14 వికెట్లతో రాణించాడు. తనను మెయిన్ గా టెస్టులకు, అదికూడా ముఖ్యమైన సిరీస్ లలోనే ఆడిస్తుండటంతో టీ20 ఫార్మాట్ లో జరుగుతున్న ఆసియాకప్ కు తను దూరమయ్యే అవకాశముంది. హెడ్ కోచ్ గా గౌతం గంభీర్ శకం మొదలయ్యాక, టీ20లలో యువరక్తంతో ఉరకెలెత్తుతోంది. ఈ క్రమంలో భారత టెస్టు కెప్టెన్ శుభమాన్ గిల్ కు ఓపెనింగ్ పొజిషన్ లో చోటు దక్కడం లేదు. సంజూ శాంసన్, అభిషేక్ శర్మ కుదురుకోవడంతో ఫస్ట్ చాయిస్ ఓపెనర్లుగా వారినే ఆడిస్తున్నారు. కాస్త స్లోగా ఆడే గిల్..



టీ20 ప్రణాళికల్లో ప్రస్తుతానికి లేడు. అలాగే దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ కు తను కెప్టెన్ గా ఎన్నికవడంతో ఆసియాకప్ నుంచి తను తప్పుకోక తప్పదు. తను కూడా ఓపెనర్ కాబట్టి, ప్రస్తుతానికి ఓపెనింగ్ పొజిషన్ లో ఖాళీ లేకపోవడంతో తను ఆసియా కప్ లో ఆడలేడు. అలాగే తను వెస్ట్ జోన్ కు ఎంపికవడంతోపాటు దులీప్ ట్రోఫీలో ఆడటంతో జైస్వాల్ ఆసియా కప్ ను మిస్సవ్వక తప్పదు. 2022 ప్రపంచకప్ తర్వాత టీ20 జట్టులో రాహుల్ అంతగా ఆడటం లేదు. ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా సంజూ శాంసన్ ఆడుతుండటంతో తనకు చాన్స్ దొరకడం లేదు. అలాగే రిజర్వ్ లుగా ధ్రువ్ జురెల్, జితేశ్ శర్మ ఉండటంతోపాటు వయసు పైబడటం కూడా రాహుల్ ను ఈ ఫార్మాట్ కు దూరం చేస్తోంది. అయితే ఐపీఎల్లో తను ఈ ఏడాది 500కుపైగా పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో పాదం గాయంతో ఐదో టెస్టుకు దూరమైన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ .. ఆసియా కప్ కు కూడా దూరమవడం ఖాయం. అయితే గత కొంతకాలంగా తను టీ20 ప్రణాళికల్లో లేడు. ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా సంజూ ఉండటంతో పంత్ కు చాన్స్ దక్కడం లేదు. అయితే టెస్టుల్లో మాత్రం పంతే ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా ఉన్నాడు. ఇక ఈ ఏడాది ఐపీఎల్లో పేలవ ఫామ్ రిత్యా, కొంతకాలంపాటు టీ20ల్లో జాతీయ జట్టు తరపున చోటు దక్కక పోవచ్చు.

# సిరాజ్ గాయపడకుండా కాపాడుకోవాలి

**టీమిండియా మాజీ పేసర్ ఆర్పీ సింగ్**




ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో టీమిండియా అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించి అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను నిలువరించి.. బుమ్రా లేకపోయినా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో మహ్మద్ సిరాజ్ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్. ఇప్పుడు టెస్ట్ సిరీస్ ముగిసిన తర్వాత, భారత మాజీ ఆటగాడు మహ్మద్ సిరాజ్ గురించి పెద్ద ప్రకటన చేశాడు. మహ్మద్ సిరాజ్ గాయపడకుండా కాపాడాలని టీమిండియా మాజీ పేసర్ ఆర్పీ సింగ్ టీమిండియా మేనేజ్‌మెంట్‌ను హెచ్చరించాడు. ఆర్పీ సింగ్ మాట్లాడుతూ.. ఫాస్ట్ బౌలర్లకు గాయాలు కావడం చాలా పెద్ద ప్రమాదం అని అన్నాడు. ఎందుకంటే వారు చాలా తక్కువ సమయంలో చాలా మ్యాచ్‌లు ఆడారు. బుమ్రా వర్క్‌లోడ్‌ను మ్యానేజ్ చేసినట్లే, సిరాజ్ వర్క్‌లోడ్‌ను కూడా మ్యానేజ్ చేయాలి. సిరాజ్ కూడా ఇప్పుడు బుమ్రా లీగ్‌లోకి వచ్చాడు. అతను గాయపడకుండా కాపాడుకోవాలి. మనం అతని పనిభారాన్ని తీవ్రంగా పరిగణించాలి. ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో అతను నిజంగా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన 5 టెస్ట్ మ్యాచ్‌ల్లో మొహమ్మద్ సిరాజ్ 23 వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. తొలిసారిగా మొహమ్మద్ సిరాజ్ ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా గురించి మాట్లాడుతూ ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు, భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ జస్ప్రీత్ బుమ్రా పూర్తిగా ఫిట్‌గా లేనందున మూడు టెస్ట్‌లలో మాత్రమే పాల్గొంటారని ధృవీకరించారు. అతను మొదటి, మూడవ, నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లలో పాల్గొన్నాడు.ఐదవ టెస్ట్ మ్యాచ్‌లో మొహమ్మద్ సిరాజ్ మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. దీని కారణంగా ఇంగ్లాండ్, భారత్ మధ్య టెస్ట్ సిరీస్ 2-2తో డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ గెలవడానికి ఇంగ్లాండ్ 374 పరుగులు అవసరమైన టైమ్‌లో వారు 367 పరుగులు మాత్రమే చేయగలిగారు. మొహమ్మద్ సిరాజ్ ఆటతీరును చాలా మంది అభిమానులు, క్రికెట్ నిపుణులు ప్రశంసించారు.

## గాయంతో ఆసియా కప్‌కు రిషబ్ పంత్ దూరం

ఆసియా కప్ 2025 మొదలవడానికి కేవలం ఒక నెల మాత్రమే సమయం ఉంది. ఈ లోగా క్రికెట్ అభిమానులకు షాకింగ్ న్యూస్. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ఈ టోర్నీ ప్రారంభం కానుంది. వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషభ్ పంత్ గాయం కారణంగా ఆసియా కప్ నుంచి తప్పుకుంటున్నారని సమాచారం. ఆసియా కప్ మాత్రమే కాకుండా, దీని తర్వాత వెస్టిండీస్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఆయన అందుబాటులో ఉండరని తెలుస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో పంత్‌కు ఈ గాయం అయింది. ఆ మ్యాచ్‌లో గాయంతోనే బ్యాటింగ్ చేసి హాఫ్ సెంచరీ సాధించినా, చివరి టెస్టుకు ఆయన దూరమయ్యారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, పంత్ ఆసియా కప్‌కు దూరంగా ఉండనున్నారు. ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన ఒక బంతి రిషభ్ పంత్ కుడి కాలి బొటనవేలికి బలంగా తగిలింది. రివర్స్ షాట్ ఆడబోయినప్పుడు ఈ గాయం జరిగింది. గాయం తర్వాత పంత్ మైదానాన్ని వీడారు. స్కానింగ్‌లో ఆయన బొటనవేలికి ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. అయినప్పటికీ, ధైర్యంగా బ్యాటింగ్‌కు వచ్చి కీలకమైన హాఫ్ సెంచరీ సాధించారు. దీని తర్వాత ఐదో టెస్టుకు ఆయన దూరమయ్యారు. వైద్య నిపుణుల ప్రకారం.. పంత్ కోలుకోవడానికి దాదాపు 6 వారాల సమయం పడుతుంది. ఈ కారణంగానే సెప్టెంబర్‌లో జరిగే ఏషియా కప్‌కు ఆయన అందుబాటులో ఉండరని తెలుస్తోంది. అక్టోబర్ 2 నుంచి మొదలయ్యే వెస్టిండీస్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో కూడా పంత్ ఆడటం కష్టం అని రిపోర్ట్స్ చెబుతున్నాయి. రిషభ్ పంత్ ఆస్ట్రేలియా పర్యటనతో తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# అత్యాచారం కేసులో చిక్కుకున్న క్రికెటర్ హైదర్ అలీ

పాకిస్తానీ క్రికెటర్ హైదర్ అలీని అత్యాచారం కేసులో భాగంగా గ్రేటర్ మాంచెస్టర్ పోలీసులు అరెస్టు చేశారు. అతను పాకిస్తాన్ ఎ జట్టుతో కలిసి ఇంగ్లాండ్ పర్యటనలో ఇంగ్లాండ్ లయన్స్‌తో ఆడటానికి వెళ్ళాడు. మాంచెస్టర్ పోలీసులు ఇమెయిల్ ద్వారా, "సోమవారం, ఆగస్టు 4, 2025న అత్యాచారం గురించి ఫిర్యాదు అందిన తర్వాత, మేము 24 ఏళ్ల వ్యక్తిని అరెస్టు చేశాము" అని తెలిపారు. పాకిస్తానీ క్రికెటర్ హైదర్ అలీ 2 అక్టోబర్ 2000న పాకిస్తాన్ పంజాబ్‌లో జన్మించాడు. 24 ఏళ్ల ఈ క్రికెటర్ పాకిస్తాన్ తరపున వన్డే, టీ20లలో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు, అతను భారత్‌తో జరిగిన ప్రపంచ కప్‌లో మ్యాచ్ ఆడాడు. అతనికి ఆటలో రోహిత్ శర్మ ఆదర్శమని చెబుతుంటాడు. అతను పీఎస్ఎల్ లో ఇస్లామాబాద్ యునైటెడ్ తరపున ఆడతాడు. 2023లో ఇంగ్లాండ్ కౌంటీ క్లబ్ డెర్బీషైర్‌లో ఆడాడు. హైదర్ అలీ 2 అక్టోబర్ 2000న పాకిస్తాన్ పంజాబ్‌లోని అటాక్‌లో జన్మించాడు, అతని తండ్రి భూస్వామి. అతని సోదరుడు రావల్పిండి రామ్స్ తరఫున ఆడాడు. 2015లో హైదర్ టేప్ బాల్ క్రికెట్‌తో తన క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించాడు, కొన్ని నెలల తర్వాత అతను అల్ ఫైసల్ క్రికెట్ క్లబ్‌లో చేరాడు.హైదర్ అలీ సెప్టెంబర్ 2019లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి ప్రవేశించాడు. తర్వాత ఏడాది అంటే సెప్టెంబర్ 1, 2020న అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. వికీపీడియా ప్రకారం, అలీ భారతీయ క్రికెటర్ రోహిత్ శర్మను తన ఆదర్శంగా తీసుకుంటాడని తెలుస్తోంది.హైదర్ అలీ 35 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో భారత్‌తో కేవలం ఒకే మ్యాచ్ ఆడాడు, అది కూడా ప్రపంచ కప్‌లో. అతను 23 అక్టోబర్ 2022న మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లో ఆడాడు. అయితే, అతను అందులో సరిగా ఫెర్ఫార్మ్‌చేయలేకపోయాడు. అతను కేవలం 2 పరుగులు చేసి హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ విరాట్ కోహ్లీ 82 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అలీ నవంబర్ 1, 2020న జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో తన వన్డే అరంగేట్రం చేశాడు. దీనికి ముందు, సెప్టెంబర్ 1, 2020న, అతను ఇంగ్లాండ్‌తో మాంచెస్టర్‌లో టీ20 అరంగేట్రం చేశాడు. అతను 2023లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు, అయితే అతను త్వరలో జాతీయ జట్టులోకి తిరిగి వస్తాడని భావించారు, కాని అంతకు ముందే అత్యాచారం ఆరోపణలు వచ్చాయి. దీని తరువాత, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు విచారణ పూర్తయ్యే వరకు అతన్ని సస్పెండ్ చేసింది.హైదర్ అలీ 2 వన్డే మ్యాచ్‌లలో మొత్తం 42 పరుగులు చేశాడు. 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 32 ఇన్నింగ్స్‌లలో అలీ 124.69 స్ట్రైక్ రేట్‌తో 505 పరుగులు చేశాడు, ఇందులో 3 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

## టెస్టు ర్యాంకింగ్స్ లో దిగజారిన గిల్ ర్యాంకు!?

ఇంగ్లాండ్ తో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భారత టెస్టు కెప్టెన్ శుభమాన్ గిల్ విశేషంగా రాణించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ గడ్డపై రాణించలేడని, అతని అత్యధిక స్కోరు కేవలం 30 మాత్రమే అని ఎద్దేవా చేసిన వారికి, తన బ్యాటింగ్ తో సమాధానమిచ్చాడు. ఈ సిరీస్ లో నాలుగు సెంచరీలతోపాటు 754 పరుగులు సాధించి, సిరీస్ లీడింగ్ రన్ స్కోరర్ గా నిలిచాడు. అలాగే ఒక టెస్టు సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన టీమిండ్షియా కెప్టెన్ గా కూడా గిల్ రికార్డులకెక్కాడు. అయినప్పటికీ, ఇటీవల ప్రకటించిన ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ లో తన ర్యాంకు దిగజారింది. ఏకంగా నాలుగు స్థానాలు కోల్పోయాడు. ఇందుకు గల కారణం.. అతను ఐదో టెస్టులో విఫలం కావడమేనని తెలుస్తోంది. ఈ టెస్టులో కేవలం 32 రన్స్ మాత్రమే చేసిన గిల్ ఏకంగా టాప్-9 నుంచి 13కి పడి పోయాడు. అయినా కూడా ఈ మ్యాచ్ లో ఇండియా ఆరు పరుగులతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసి, సిరీస్ ను 2-2తో సమం చేసింది.ఇక ఈ సిరీస్ లోనే ఐదు టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ గా నిలిచిన మహ్మద్ సిరాజ్.. లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఆఖరి టెస్టులో ఒక ఫైఫర్ తో సహా తొమ్మిది వికెట్లు తీశాడు. దీంతో తన కెరీర్ బెస్ట్ ర్యాంకుకు చేరుకున్నాడు. తాజాగా ప్రకటించిన ర్యాంకుల్లో 15వ ర్యాంకును దక్కించుకున్నాడు. అదే టెస్టులో విశేషంగా రాణించిన మరో పేసర్ ప్రసిధ్ కృష్ణ కూడా తన కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకున్నాడు. తను 59వ ర్యాంకును దక్కించుకున్నాడు. ఇక ఈ సిరీస్ లో ఐదో టెస్టులో ఆడిన గస్ అట్కిన్సన్ టాప్ -10 బౌలర్ల జాబితాలో చోటు దక్కించుకోగా, ఇంగ్లీష్ లీడింగ్ వికెట్ టేకర్ జోష్ టంగ్ కూడా కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకున్నాడు. మరోవైపు ఐదో టెస్టులో సెంచరీతో దుమ్ము రేపిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకన్నాడు. ఈ సిరీస్ లో తొలి టెస్టులో శతకం బాదిన ఈ యువ ఓపెనర్.. ఆ తర్వాత కీలకమైన ఐదోటెస్టు రెండో ఇన్నింగ్స్ లోనూ సెంచరీని బాదాడు. నిజానికి ఈ టెస్టులో టాప్ స్కోరర్ తనే. ఈక్రమంలో అటు ఆస్ట్రేలియా, ఇటు ఇంగ్లాండ్ లోనూ ఆడిన తొలి టెస్టులోనే సెంచరీ చేసిన భారత క్రికెటర్ గా గుర్తింపు పొందాడు. ఇప్పుడీ టాప్-5 ర్యాంకుతో తనలో మరింతగా ఆత్మవిశ్వాసం పొందిందనడలో సందేహం లేదు. జో రూట్, హేరీ బ్రూక్ వరుసగా తొలి రెండు స్థానాలలో కొనసాగుతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609